


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 184 వెల : 4 శుక్రవారం 20 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

- విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి
- పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య

**న్యూఢిల్లీ, జూన్ 19:** మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ

మిగతావి 2లో



## మెట్రో రెండో దశకు అనుమతించండి

- హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం
- 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి
- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు

**న్యూఢిల్లీ, జూన్ 19:** మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లా రు సీఎం. రూ. 24, 269 కోట్ల విలువైన ఈ ప్రాజె క్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజె క్టుగా చేపట్టేం దుకు సిద్ధంగా ఉన్నామని వివరిం చారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,

మిగతావి 2లో

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

- పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు
- కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్



**న్యూఢిల్లీ, జూన్ 19:** బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి

మిగతావి 2లో



## నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

- ట్యాపింగ్ సమాచారం ఆధారంగా వరుస ప్రశ్నలు

**హైదరాబాద్,జూన్19:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. నాలుగోసారి ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. 2023 నవంబర్ 15న 600 మంది ఫోన్లు ట్యాప్‌పై ప్రభాకర్ రావును సిట్ ఆఫీసర్లు విచారించారు. ఇప్పటి వరకు ఎవరెవరి ఫోన్లు ట్యాప్ జరిగిందనే దానిపై ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధాకిషన్‌రావు ఇచ్చిన స్టేట్‌మెంట్లపై సుదీర్ఘంగా మూడు సార్లు విచారణ జరిపి ప్రభాకర్ రావు

మిగతావి 2లో

## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా..?

- సిఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా
- కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది
- ప్రాజెక్టులు కట్టడం వేరు..అవినీతి చోటు చేసుకోవడం వేరు
- అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం
- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య



**హైదరాబాద్,జూన్19:** సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తుననామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు. కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు.

మిగతావి 2లో



## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

- మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

**వాషింగ్టన్,జూన్ 19:** భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు.

మిగతావి 2లో

## బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా..?

- దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా..?
- బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా..?
- సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు




**హైదరాబాద్,జూన్19:** ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి

మిగతావి 2లో

## నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

- రైతులకు మంత్రి తుమ్మల సూచన



**హైదరాబాద్,జూన్19:** రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదిం చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచిం చారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్

మిగతావి 2లో

# మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

(మొదటి పేజీ తరువాయి)

భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గు పడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

# నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

(మొదటి పేజీ తరువాయి)

స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. నాలుగో సారి విచారణలో భాగంగా వ్యక్తిగతంగా చేసిన ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుపనున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా 2023, నవంబర్ 15న ఏకంగా 600 మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయి. వీరి ఫోన్ ట్యాప్‌కు సంబంధించి కచ్చితంగా నిబంధనలకు విరుద్ధంగా నడిచిందని గుర్తించిన సిట్.. దీనిపై ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు. మావోయిస్టుల సానుభూతి పరుల పేరుతో రాజకీయ నేతలు ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది. టెలికాం సర్వీస్ నుంచి సిట్ బృందం కీలక సమాచారాన్ని సేకరించింది. పదవీ విరమణ పొందిన తరువాత ప్రభాకర్ రావు ఓఎస్డీగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫోన్ లీగల్ ఇంటర్ ఇంటర్ సెప్షన్‌కు డిజిగ్నేటెడ్ అథారిటీగా నియమించడంపై సిట్ విచారణ చేస్తోంది. డిజిగ్నేటెడ్ అథారిటీ హోదాలో 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్‌లు నిఘా పెట్టాల్సి ఉంటుంది. అయితే చట్ట విరుద్ధంగా గడువు ముగిసిన ఫోన్స్‌పై నిఘా, ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఏడు రోజులు తరువాత అనుమతి ఫోన్స్‌పై నిఘా పెట్టాలంటే రివ్యూ కమిటీ అనుమతి ఉండాల్సి ఉంది.

# నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

(మొదటి పేజీ తరువాయి)

అందుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైతాంగానికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతు భరోసా నిధులను విడు దల చేస్తోంది. తాజాగా మరో రూ. 1189.43 కోట్లను విడుదల చేసింది. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన సర్కార్.. గురువారం నాడు మరికొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. అధికారిక సమాచారం ప్రకారం.. గురువారం 4,43,167 మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేసింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# బ్రిడ్జి గుంతలో పడ్డ కారు... ఇద్దరు మృతి

/కామారెడ్డి,జూన్19: ఎల్లారెడ్డి మండలం లోని మల్లయ్యపల్లి గ్రామ శివారులో నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా పోచారం కాలువపై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి గుంతలో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు కారు పడడంతో ఇద్దరు మృతి చెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పాపన్నపేట మండలం నర్సింగ్ రావు పల్లి తండాకు చెందిన పీరియ (38), డ్రైవర్, పీరియా (32) ప్రమాదంలో అక్కడికక్కడే మృత్యుపాలయ్యారు. సోను, వెన్ను, ప్రవీణ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరి ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నర్సింగరావుపల్లి నుంచి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు, డ్రైవర్‌తో కలిసిపెద్దగుట్టకు బుధవారం రాత్రి బయలుదేరారు.నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా సదరు కాంట్రాక్టర్ పోచారం కాల్వపై బ్రిడ్జిలు నిర్మిస్తున్నారు. వాహనాల రాకపోకలకు కాలువలో మట్టిని పోసి దారిని చేశారు. కాగా

# మెట్రో రెండో దశకు అనుమతించండి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలలాతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ ÷-లబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

# కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా..?

(మొదటి పేజీ తరువాయి)

పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ప్రాజెక్టులు కట్టడం తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్‌మెంటో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు.ఇక, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత- చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టేనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమిషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.

# బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా..?

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొంతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బోడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంత లేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు.సీఎంలాగా నేను విజ్ఞతను పోగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింద్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.

# పర్యాటక ప్రాంతంగా చర్లపల్లి చెరువు అభివృద్ధి

## ● చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్,జూన్19: చర్లపల్లి జైలు పరిధిలో ఉన్న చెరువుపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. దీనిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలపై చర్చించారు. జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఆహ్వానం మేరకు చర్లపల్లి చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు. జైళ్లశాఖ అధికారులతోపాటు స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి.. 58 ఎకరాల్లో ఉన్న చర్లపల్లి చెరువు ఆధునీకీకరణపై చర్చించారు. చెరువు చుట్టూ ఉన్న ఇన్ లెట్, ఔట్ లెట్‌లు పరిశీలించి.. చెరువులో నీరు పరిశుభ్రంగా ఉండటంతో జీవవైవిధ్యానికి అవకాశం లభిస్తుందని రంగనాథ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చర్లపల్లి చెరువును పర్యాటకంగా, విహార కేంద్రంగా తీర్చిదిద్దడంతోపాటు చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కట్టను మరింత బలోపేతం చేయాలని ఇరు శాఖల అధికారులు నిర్ణయించారు. చెరువు అభివృద్ధికి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్)ను రూపొందించాలని హైడ్రా ఇరిగేషన్ ఇంజినీరింగ్ విభాగానికి రంగనాథ్ సూచించారు. హకీంపేట నుంచి నాగిరెడ్డి కుంట, కాప్రా చెరువు, మోతుకులకుంట, బైసన్‌కుంట గొలుసుకట్టు చెరువుల ద్వారా చర్లపల్లి చెరువుకు నీరు చేరుతుంది. ఈ చెరువుకు మురుగు నీరు కలవకుండా డైవర్ట్ నాలా కూడా ఉంది. చెరువు చుట్టూ దాదాపు 3 కిలోమీటర్ల మేర నడక దారి అందుబాటులోకి వస్తుంది. చుట్టూ పాత్‌వే, మినీ పార్కులు, చెట్లు, సీటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే స్థానికులే కాకుండా విహార కేంద్రంగా ఉంటుందని అధికారులు

# జిల్లా ఎస్పీ ముందు 12 మావోల లొంగుబాటు

భద్రాద్రి కొత్తగూడెం,జూన్19: జిల్లా పోలీసులు, 81 అండ్ 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధిసంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత సత్ఫలితాలను ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని, నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది నిషేదిత మావోయిస్టు పార్టీ సభ్యులు గురువారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయి జనజీవన ప్రవంతిలో కలిశారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు వీరితో కలిపి మొత్తం 294 మంది దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు3, ఏసీఎంలు 17, పీఎంఎస్ 34, మిలీషియం మెంబర్లు 107, పీఆర్‌సీ మెంబర్లు 35, డీఏకేఎంఎస్, కేఏఎంఎస్ 47, సీఎన్‌ఎం మెంబర్లు 30, జీఆర్‌డీ మెంబర్లు 21 మంది జనజీవన ప్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందారు. ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సాయుధ దళాల సంచారం తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రా ల సరిహద్దు ప్రాంతాల్లో ఉంది. ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని, మావోయిస్టుల సమాచారం తెలిసినట్లైతే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్లలో కానీ లేదా జిల్లా ఉన్నతాధికారులకు కానీ తెలియజేయాలని, ఇలా ప్రజలు అందించిన సమాచారం ద్వారానే ఇటీవల ములుగు జిల్లాలో 20 మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేయడం జరిగిందని, 12 ఆయుధాలను కూడా జప్తు చేశారన్నారు. లొంగిపోయిన వారిలో మడకం రమ అలియాస్ మడా అలియాస్ రఘు, మడకం భీమ అలియాస్ శ్రీకాంత్, పున్నం కవిత, ఓయం లక్క అలియాస్ దినేష్, తాటి భీమ, పొడియం దేవి అలియాస్ చిలుక, ముచాకి మాసా అలియాస్ సుధీర్, సోడి హుంగి, కోడి దేవ, మడకం కోసా, మడవి పాండు, సోడి ఊర ఉన్నారు.

# ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

## ● ఏర్పాట్లను పరిశీలించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,జూన్19: అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు , బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, భద్రత, సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు. 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు జరగబోతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రభుత్వాల తరపున దేశంలో 11వ



అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం.. విశాఖపట్నం వేదికగా యోగా కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అయితే, 24 గంటల కౌన్ డౌన్ పేరుతో శుక్రవారం ఉదయం యోగ పండుగ నిర్వహిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు, సినీ హీరోలు, సినీ తారలు, యోగ గురువులు పాల్గొంటారని చెప్పుకొచ్చారు. మైదానంలోయోగా ఎగ్జిబిషన్ ఉంటుంది.. ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు యోగా కార్యక్రమం ఉంటుంది.. నగర ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యాక్రమంలో పాల్గొనాలని కోరారు. మన దైనందిన జీవితంలో యోగా చాలా ముఖ్యమైంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.

## మహబూబాబాద్ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన చోటుచేసుకుంది



మహబూబాబాద్ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన చోటుచేసుకుంది. కన్న కూతురి ప్రేమ వ్యవహారానికి అడ్డుచెప్పాడన్న కోపంతో సొంత కుటుంబ సభ్యులే ఓ వ్యక్తిని దారుణంగా కొట్టి చంపారు. ఈ దారుణమైన సంఘటన మరిపెడ మండలం డీఎస్ఆర్ జెండాల్ తండాలో మంగళవారం జరిగింది. ఈ హత్య తాలూకు వివరాలను మరిపెడ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ మీడియాకు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం డీఎస్ఆర్ జెండాల్ తండాకు చెందిన ధారావత్ కిషన్ (40)కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొద్ది రోజుల క్రితం కిషన్ చిన్న కుమార్తె పల్లవి అదే తండాకు చెందిన భూక్య సురేశ్ అనే యువకుడితో తరచూ ఫోన్‌లో మాట్లాడుతుండటాన్ని గమనించాడు. ఈ విషయంపై కుమార్తెను కిషన్ మందలించాడు. దాంతో తన ప్రేమను తండ్రి అంగీకరించడం లేదని పల్లవి తీవ్ర ఆగ్రహానికి గురైంది. ఈ క్రమంలోనే కిషన్ భార్య కావ్య, ఇద్దరు కుమార్తెలు రమ్య, పల్లవి, ఆమె ప్రియుడు భూక్య సురేశ్, మరో ఇద్దరు యువకులు బోడ చందు, దేవేందర్ కలిసి కిషన్‌పై దాడికి పాల్పడ్డారు. అందరూ కలిసి కిషన్‌ను తీవ్రంగా కొట్టడంతో అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. తీవ్ర గాయాలపాలైన కిషన్‌ను అతని తల్లి సాంకి మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే కిషన్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై మృతుడు కిషన్ తల్లి సాంకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కిషన్ భార్య కావ్య, కుమార్తెలు రమ్య, పల్లవి, పల్లవి ప్రియుడు భూక్య సురేశ్‌తో పాటు దాడిలో పాల్గొన్న బోడ చందు, దేవేందర్‌లపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కుటుంబ కలహాలు, ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు ఇంతటి దారుణానికి దారితీయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## సముద్రాలలో భూభారతి రెవెన్యూ సదస్సును సందర్శించిన

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



**కోహెడ :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో గురువారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి భూభారతిరెవెన్యూ సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేశారు రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిషనల్ అధికారి, కోహెడ మండలం తహసిల్దార్ రెవిన్యూ సిబ్బంది రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొని రెవెన్యూ అధికారులకు దరఖాస్తులను సమర్పించుకున్నారు. తదనంతరము హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును సందర్శించి పర్యవేక్షణ చేశారు హుస్నాబాద్ బాలికల ఉన్నత పాఠశాలను కూడా తనిఖీ చేసినారు ఇట్టికార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

## కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్య



**హైదరాబాద్ :** నగరంలోని దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్యకు పాల్పడింది. మృతిచెందిన యువతిని సుష్మ(27)గా గుర్తించారు. మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ అడ్డగుట్టలో సుష్మ నివాసముంటోంది. బుధవారం హైటెక్ సిటీలోని ఆఫీస్‌కి పని నిమిత్తం ఆమె వెళ్లింది. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆఫీస్ మేనేజర్‌కు తండ్రి అంజయ్య కాల్ చేశారు. రాత్రి 10.30 గంటలకే ఆమె బయల్దేరినట్లు మేనేజర్ తెలిపారు. కుమార్తె కనిపించడం లేదంటూ ఉదయం 4 గంటలకు మాదాపూర్ పీఎస్‌లో అంజయ్య ఫిర్యాదు చేశారు. దుర్గంచెరువులో మృతదేహం తేలియాడుతోందని గురువారం ఉదయం 7 గంటలకు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహం సుష్మదిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సుష్మ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# మిర్యాలగూడ పట్టణ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో 2026 నాటికి ముందుండాలి

**గత పాలకుల నిర్లక్ష్యం... నేడు పట్టణ ప్రజలకు శాపంగా మారిన అనేక సమస్యలు... శాశ్వత పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం- స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.**





**మిర్యాలగూడ 19 జూన్ ( న్యూస్ : 9 )నల్లగొండ** జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కొన్ని సంవత్సరాలుగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కృత నిశ్చయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి ఎప్పటికప్పుడు సంబంధిత మున్సిపాలిటీ ఉన్నతాధికారులతో పాటుగా సిబ్బందితో సమన్వయం చేస్తూ అనేక చర్చల ద్వారా పురోగతిపై పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన తగు చర్యలు తీసుకుంటూ తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధి సిబ్బందిపై మందలిస్తూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వాల పాలనలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని అలాగే నిధులు కూడా సక్రమైన పద్ధతిలో ఉపయోగించకుండా పక్కదారి పట్టాయని దాని మూలంగా ఏ కొద్దీపాటి చిన్న వర్షం పడిన మురుగునీరు రోడ్ల మీదకు వచ్చి పట్టణ వాసులతోపాటుగా ప్రజానీకానికి అనేక సమస్యలతో కూడిన ఆటంకాలు ఎదురవుతున్నాయని తెలియజేస్తూ గతంలో పలుమార్లు తెలియజేయడం జరిగింది. స్థానిక శాసనసభ్యులు మిర్యాలగూడ పట్టణాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలనే ఆదేశాలను మున్సిపాలిటీ సిబ్బంది దానికి అనుగుణంగా పురోగతి పనులపై శ్రద్ధ చూపించడం మెరుగైన ఫలితాలు కనిపిస్తున్నాయని 2026వ,సంవత్సరం నాటికి పరిశుభ్రతలో మిర్యాలగూడ పట్టణం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి వరుసలో ఉండాలని తీసుకున్న నిర్ణయానికి దానికి అనుగుణంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల పనితీరుపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన సంబంధిత పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక శాసనసభ్యులు నుండి ప్రోత్సాహం అందించడం పట్ల సంబంధిత మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ కార్మిక సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అడిషనల్ కలెక్టర్ను కలిసిన అధికారులు



**కరీంనగర్ జిల్లా :** అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేను జిల్లా అధికారులు, తహసిల్దార్లు రెవెన్యూ సిబ్బంది కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ సీఈవో శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శ్రీధర్, డి డబ్ల్యు ఓ సరస్వతి, డివైఎస్ఓ శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మెప్మా పీడీ వేణుమాధవ్, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు, హౌసింగ్ పిడి గంగాధర్ తదితరులు అడిషనల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు

# చంద్రబాబు, రేవంత్ మధ్య ఉన్న అంబికా దర్బార్ బత్తే ఈ ఆదిత్యనాథ్ : హరీశ్‌రావు



**ఎ హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై సీఎంకు ఏ మాత్రం శ్రద్ధ లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఎందుకు మాట్లాడుతున్నావు రేవంత్ రెడ్డి. గోదావరి కృష్ణా జలాలు మీ అయ్య సొమ్మా..? నువ్వు తెలంగాణకు కాపలాదారు మాత్రమే. రాష్ట్ర హక్కులను చంద్రబాబుకు రాసిస్తా.. ఆంధ్ర ప్రదేశ్‌కు రాసిస్తా అంటే రాష్ట్ర ప్రజలు ఊరుకోరు. ఎవరు చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారు. తప్పుడు సమాచారం ఇస్తే జైల్లో వేస్తామని హెచ్చరికలు పొందిన వ్యక్తి ఈరోజు రేవంత్ రెడ్డికి సలహాదారుడు. తెలంగాణ ప్రయోజనాలు దెబ్బకొడుతూ ఏపీకి వత్తాసు పలుకుతూ.. ఏపీ అక్రమ ప్రాజెక్టులను కాపాడే ప్రయత్నం చేస్తే జైల్లో వేస్తామని కోర్టు బెదిరించింది. భగవంతుడికి భక్తుడికి అనుసంధానం అంబికా దర్బార్ బత్తి అంటున్నాడు రేవంత్. ఈరోజు చంద్రబాబు అనే భగవంతుడికి రేవంత్ అనే భక్తుడికి మధ్య ఉన్న అంబికా దర్బార్ బత్తి ఈ ఆదిత్యనాథ్ అని హరీశ్‌రావు పేర్కొన్నారు. 3000 టీఎంసీ అనే బ్రహ్మ పదార్థం కేసీఆర్ కనిపెట్టిండు అంటడు. గోదావరి నుండి ఎన్ని నీళ్లు సముద్రంలో కలుస్తాయని 60 ఏళ్ల లెక్కలు సీడబ్ల్యూసీ చెప్పింది. దాని ప్రకారం ప్రతి ఏటా కనీసం 3000 టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి. ఇదే విషయాన్ని కేసీఆర్ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో చెప్పారు. దీనికి కూడా రేవంత్ రెడ్డి వక్రీకరించారు. బనకచర్ల ముచ్చట ఇక్కడ లేదు. తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు పది అబద్దాలు మాట్లాడడం రేవంత్ రెడ్డి అలవాటు. నిన్న రేవంత్ రెడ్డి అపెక్స్ కౌన్సిల్లో చదివిన దాన్ని నేను కూడా చదువుతాను. బనకచర్లకు నీళ్లు తీసుకువెళ్లాలని అందులో ఎక్కడా లేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కృష్ణా నదిలో రెండు రాష్ట్రాలకు నీటి వినియోగం 1000 టీఎంసీలకు మించడం లేదు. ప్రతి సంవత్సరం 3000 టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని సెంట్రల్ వాటర్ కమిషన్ చెప్తుంది. ఈ నీటిని రెండు రాష్ట్రాలు ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశంపై ఇద్దరు కూర్చొని మాట్లాడుకోవాలని రెండు రాష్ట్రాలకు లాభం చేకూరే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని కేసిఆర్ సూచించారు. అదే పేజీలో చెప్పిన ఇంకో అంశాన్ని మాత్రం కావాలని చదవలేదు. చాలా స్పష్టంగా గోదావరి, కృష్ణా నదుల అనుసంధాన విషయంలో తెలంగాణను సంప్రదించకుండా ఎట్టి పరిస్థితుల్లో ముందుకు పోకూడదని ఒకవేళ వెళ్తే తెలంగాణ అందుకు అంగీకరించదు అని చెప్పారు. దీని మాత్రం దాచి పెట్టిండు. 1000 టీఎంసీలు ఇచ్చి ఎన్నైనా పట్టుకోపో అంటున్నాడు. తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్ల గురించి. ఎంతోమంది ఆత్మబలి దానాలు చేసుకున్నారు. నువ్వు ఉద్యమం చేయలేదు కాబట్టి నీకు తెలియదు. అడ్డదారిలో పార్టీలు మారుకుంటూ అధికారంలోకి వచ్చావు తప్ప ఉద్యమం చేయలేదు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కేసీఆర్ ఎన్నడూ అగ్రి చేయలేదు అసలు బనకచర్ల అనే చర్చ లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జగన్‌తో ఏమి మాట్లాడామో ఎజెండా ఉంటే బయట పెట్టు. రెండు రాష్ట్రాలకు నదీజలాల గురించి కేసీఆర్ మాట్లాడారు. వాస్తవానికి ఆ ప్రస్తావన ముందుకు పోలేదు. జగన్ అంగీకరించలేదు. దీని మాత్రం దాచి పెట్టిండు. 1000 టీఎంసీలు ఇచ్చి ఎన్నైనా నది మార్గంగా నీళ్లు తేవాలని అప్పుడు అనుకున్నారు. దానివల్ల నాగార్జునసాగర్, శ్రీశైలం పరిధిలో నీళు వస్తాయి అని. కానీ ఈరోజు వీళ్లు చేస్తున్నది నది మార్గంగా కాకుండా, తెలంగాణ టచ్ కాకుండా 200 టీఎంసీలు తన్నుకుపోతున్నారు. దీని ఆపాల్సిన బాధ్యత మన మీద లేదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.


## ఆస్పత్రి మా టార్గెట్ కాదు.. మా లక్ష్యం అవే : ఇరాన్



ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దళాలు తమ దాడులను తీవ్రతరం చేశాయి. అదే సమయంలో ఇరాన్‌సైతం ప్రతిదాడులు చేస్తోంది. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో భీకర దాడులు చేసిన విషయం తెలిసిందే. ఇరాన్ దాడిలో దక్షిణ ఇజ్రాయెల్‌లోని ప్రధాన ఆస్పత్రి ధ్వంసమైంది. బీర్‌షెబాలోని వెయ్యి పడకల సోరోకా ఆస్పత్రిఆ దాడిలో దెబ్బతిన్నది. ఈ దాడిలో కనీసం 47 మంది గాయపడినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ దాడిపై ఇరాన్ స్పందించింది. తమ లక్ష్యం ఆస్పత్రి కాదని స్పష్టం చేసింది. ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకోలేదని తెలిపింది. సమీపంలోని ఇజ్రాయెల్ సైనిక, నిఘా స్థావరాలే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఆసుపత్రికి కేవలం పేలుడు తరంగాల ప్రభావం మాత్రమే తగిలిందని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ పేర్కొంది. 'దాడి ప్రధాన లక్ష్యం ఇజ్రాయెల్ ఆర్మీ కమాండ్ అండ్ ఇంటెలిజెన్స్ బేస్, సోరోకా ఆస్పత్రి సమీపంలో ఉన్న గావ్-యామ్ టెక్నాలజీ పార్క్‌లోని ఆర్మీ ఇంటెలిజెన్స్ క్యాంప్' అని ఐఆర్ఎన్ఏ తెలిపింది. తాము ప్రయోగించిన క్షిపణి లక్ష్యం ఆస్పత్రి కాదని వెల్లడించింది .ఖమేనీ ఇక ఉనికిలో ఉండటానికి వీల్లేదు.. ఇజ్రాయెల్ ఇరాన్ జరిపిన ఈ దాడిపై ఇజ్రాయెల్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ( ఇక ఉనికిలో ఉండటానికి వీల్లేదని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌ను నాశనం చేస్తానన్న ఖమేనీ వంటి నియంత ఇక ఉండకూడదన్నారు. ఐడీఎఫ్ దళాలకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. 'పిరికి ఇరాన్ నియంత సురక్షితమైన బంకర్‌లో దాక్కొని ఇజ్రాయెల్‌లోని ఆసుపత్రులు, నివాస భవనాలపై క్షిపణులను ప్రయోగిస్తున్నారు. ఇది అత్యంత తీవ్రమైన యుద్ధ నేరం. దీనికి ఖమేనీ పూర్తి బాధ్యత వహించాల్సిందే. ఆయనను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఖమేనీ ఇక ఉనికిలో ఉండటానికి వీల్లేదు. ఇజ్రాయెల్‌కు పొంచి ఉన్న ముప్పును తొలగించేందుకు, ఈ దాడిలో కనీసం 47 మంది గాయపడినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ దాడిపై ఇరాన్ స్పందించింది. తమ లక్ష్యం ఆస్పత్రి కాదని స్పష్టం చేసింది. ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకోలేదని తెలిపింది. సమీపంలోని ఇజ్రాయెల్ సైనిక, నిఘా స్థావరాలే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఆసుపత్రికి కేవలం పేలుడు ఐడీఎఫ్ దళాలకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. 'పిరికి ఇరాన్ నియంత సురక్షితమైన బంకర్‌లో దాక్కొని ఇజ్రాయెల్‌లోని ఆసుపత్రులు, నివాస భవనాలపై క్షిపణులను ప్రయోగిస్తున్నారు. ఇది అత్యంత తీవ్రమైన యుద్ధ నేరం. దీనికి ఖమేనీ పూర్తి బాధ్యత వహించాల్సిందే. ఆయనను వదిలిపెట్టే ప్రసక్తే తరంగాల ప్రభావం మాత్రమే తగిలిందని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ పేర్కొంది. 'దాడి ప్రధాన లక్ష్యం ఇజ్రాయెల్ ఆర్మీ కమాండ్ అండ్ ఇంటెలిజెన్స్ బేస్, సోరోకా ఆస్పత్రి సమీపంలో ఉన్న గావ్-యామ్ టెక్నాలజీ పార్క్‌లోని ఆర్మీ ఇంటెలిజెన్స్ క్యాంప్' అని ఐఆర్ఎన్ఏ తెలిపింది. అయతొల్లా పాలనను అణగదొక్కడానికి ఇరాన్‌లోని వ్యూహాత్మక, ప్రభుత్వ లక్ష్యాలపై దాడులను పెంచాలని ప్రధాన మంత్రి, నేను ఐడీఎఫ్‌ను ఆదేశించాము' అని రక్షణ మంత్రి కాట్జ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# ఫేస్‌బుక్‌లో ఇక వీడియోలన్నీ రీల్స్ ఫార్మాట్‌లోనే..!

## ప్రకటించిన మెటా కంపెనీ..!



ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఫేస్‌బుక్ వీడియో షేరింగ్ విధానంలో కీలక మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఫేస్‌బుక్‌లపై అప్‌లోడ్ చేయనున్న వీడియోలన్నీ ఇకపై రీల్స్ ఫార్మాట్‌లో మాత్రమే అప్‌డేట్ అవుతాయని ప్రకటించింది. చిన్న వీడియో అయినా, లెన్త్ వీడియో అయినా రీల్స్ ఫార్మాట్‌లోనే పబ్లిష్ అవుతాయని స్పష్టం చేసింది. యూజర్లు వీడియో కంటెంట్‌ను ఎలా సృష్టించాలో.. చూసే విధానాన్ని పూర్తిగా మార్చే దిశలో ఈ మార్పు చేసింది. ప్రస్తుతం యూజర్లు వీడియోను రీల్‌గా పోస్ట్ చేయాలనుకుంటున్నారా? సాధారణ వీడియో పోస్ట్‌గా చేయాలనుకుంటున్నారా? అని నిర్ణయించుకునే అవకాశం ఉంది. రెండింటికీ వేర్వేరు ఎడిటింగ్ టూల్స్ ఉన్నాయి. కానీ, ప్రస్తుతం మెటా నిర్ణయం తర్వాత రీల్స్.. సాధారణ వీడియో పోస్ట్ మధ్య తేడా ముగియనున్నది. ఇకపై వీడియోలన్నీ స్పెషల్ సిస్టమ్ ద్వారా నిర్వహిస్తారు. ఇందులో రీల్ వ్యవధి, ఫార్మాట్‌లపై పరిమితులు తొలగించనున్నారు. ఇప్పటి వరకు ఫేస్‌బుక్‌లో రీల్స్ నిలువగా.. తక్కువ వ్యవధి మాత్రమే ఉండేది. ఇకపై లాంగ్ లెన్త్ వీడియోలు సైతం అప్‌లోడ్ చేసే దాంతో పాటు గోప్యతా సెట్టింగ్స్, పబ్లిషింగ్ కంట్రోల్స్ సైతం మార్పులుంటాయని తెలిపింది. ఫీడ్, రీల్స్ రెండింటికీ ఆడియన్స్ సెట్టింగ్స్ ఒకేలా ఉంటాయని.. యూజర్లు వర్తిస్తాయని మెటా కంపెనీ పేర్కొంటున్నది. ఈ కొత్త సిస్టమ్ అమలులోకి వచ్చిన తర్వాత.. యూజర్లు తమ ప్రైవసీ సెట్టింగ్స్‌ను సమీక్షించుకోవాలని.. అవసరమైన మార్పులు చేసుకోవాలనే నోటిఫికేషన్ వస్తుందని.. ఈ సమయంలోనే సమీక్షించుకొని.. అవసరమైన మార్పులు చేసుకోవాలని సూచించింది. దాంతో వీడియోలు చూపించాలనుకుంటున్న ఆడియన్స్‌కు మాత్రమే చేరుతాయని.. అది ఫ్రెండ్స్ అయినా.. ఏదైనా గ్రూప్ అయినా.. జనరల్ ఆడియన్స్ అయినా అని చెప్పింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విమాన ప్రమాదంలో దెబ్బతిన్న బ్లాక్‌బాక్స్.. విశ్లేషణ కోసం విదేశాలకు

**అహ్మదాబాద్** గతవారం అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో దాదాపు 270 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఇక ఈ ఘటనపై అధికారులు విస్తృతంగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే, దర్యాప్తులో కీలకమైన బ్లాక్‌బాక్స్ ప్రమాదంలో దెబ్బతిన్నట్లు తెలిసింది. దీంతో అందులోని డేటాను విశ్లేషించేందుకు బ్లాక్‌బాక్స్‌ను విదేశాలకు పంపనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ ఏ-171 విమానం గత గురువారం కూలిపోయిన విషయం తెలిసిందే. టేకాఫ్ అయిన నిమిషాల్లోనే రెసిడెంట్ డాక్టర్స్ హాస్టల్ భవనంపై కూలిపోయింది. ఇక ఈ ప్రమాదం జరిగిన దాదాపు 27 గంటల తర్వాత ఈ బ్లాక్‌బాక్సును విమానం కూలిన బిల్డింగ్‌పై గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు ఈ బ్లాక్ బాక్స్ చాలా కీలకం. అయితే, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నట్లు




తెలిసింది. దీంతో అందులోని డేటాను విశ్లేషించేందుకు దెబ్బతిన్న బ్లాక్‌బాక్స్‌ను విదేశాలకు పంపనున్నట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. వాషింగ్టన్ డీసీలోని జాతీయ రవాణా భద్రతా బోర్డుకు పంపే అవకాశం ఉందని సదరు కథనాలు వెల్లడించాయి. సాధారణంగా విమానం తోక భాగంలో బ్లాక్‌బాక్స్‌ను అమర్చుతారు. ప్రమాదాల్లో పేలుడు ద్వారా ఉత్పన్నమయ్యే మంటల తట్టుకునేలా, 1100 డిగ్రీ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద గంటపాటు ఉన్నా ధ్వంసం కాకుండా వీటిని రూపొందిస్తారు. ప్రమాదానికి గల కారణం, ప్రమాదానికి ముందు ఏం జరిగింది.. తదితర సమాచారం అంతా ఈ బ్లాక్ బాక్సులో నిక్షిప్తమై ఉంటుంది. ఈ సమాచారం ద్వారా ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తారు. భవిష్యత్తు ప్రమాదాలను నిరోధించడానికి కూడా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే, ఎయిర్ ఇండియా విమానం కూలని అనంతరం 1000 డిగ్రీల ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదం ధాటికి బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

# అందరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ప్రజలందకి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. గురువారం మండలం లోని కేశవాపురం, ఆరెగూడెం, కొలనుపల్లి, కొండూరు, బురహానుపల్లి, కాట్రపల్లి, పోతిరెడ్డిపల్లి, కిష్టాపురం, గన్నారం, తిరుమలాయపల్లి తదితర గ్రామాలలో మండల స్థాయి అధికారులతో కలిసి ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన పలు అభివృద్ధి పనులు, నిర్మాణాలకు ఆమె శంకుస్థాపనలు, భూమి పూజలు చేశారు. రాబోయే రెండు నెలల లోపు ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్లు తప్పక అందజేస్తామన్నారు. గ్రామాల్లోని అర్హులైన ప్రజలందరికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి తీరుతామ



న్నారు. రైతు భరోసానిధులు రైతులందరి ఖాతాలలో జమ చేస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట తహసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోతు కిషన్ నాయక్, పలు శాఖల డీఈలు, ఏఈలు వాసం బాబురావు, తాళ్లపల్లి శ్రీ ప్రియ, కొయ్యడ చంద్రమోహన్, కూచనప్రకాష్,మండలనాయకులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు, జూన్ 19 :** అర్హులైన ప్రతి పేదవానికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని మనుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం మునుగోడు మండలం పలివెల గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సీసీ రోడ్లతో పాటు, డ్రైనేజీలు చేపట్టాల్సిన ప్రాంతాలను, ఇళ్లపై నుండి వెళ్తున్న విద్యుత్ తీగలను పరిశీలించారు. పలివెల నుండి ఊకొండి వెళ్లే రహదారిని, పలివెల నుండి చీకటిమామిడి వెళ్లే రహదారిని పరిశీలించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు అంశాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఫర్నిచర్ ఇప్పించే బాధ్యత తనదన్నారు. కాగా సామాజిక బాధ్యతతో లైట్లు, ఫ్యాన్లు ఉపాధ్యాయులే సమకూర్చుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదో



తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుంటున్న విద్యార్థులకు తమ తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ప్రోత్సహించి మెమెంటోలు అందజేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత తనదన్నారు. పలివెల గ్రామంలో డ్రైనేజీ సిస్టంను శాస్త్రీయంగా నిర్మించాల్సిన అవసరం ఉందని, దానికోసం ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గృహాల పైన ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించి, గృహాల మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. అలాగే గ్రామంలో కొత్తగా ఎంతమందికి పింఛన్లు రావాలో జాబితాను సిద్ధం చేయాలని ఎంపీడీఓను ఆదేశించారు. పర్యటనలో ఎమ్మెల్యే వెంట ఎంపీడీఓ, ఎంపీఓ, విద్యుత్ ఏఈ, గ్రామ కార్యదర్శి, పలివెల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మునుగోడు మండల ముఖ్య నాయకులు ఉన్నారు.

## జీహెచ్‌ఎంసీ అధికారిపై కాంగ్రెస్ కార్పొరేటర్ దౌర్జన్యం..

# విధులు బహిష్కరించిన ఉద్యోగులు

**ఎ బంజారాహిల్స్ :** జీహెచ్‌ఎంసీ అధికారిపై రహ్మత్ నగర్ కాంగ్రెస్ కార్పొరేటర్ దౌర్జన్యాల్ని నిరసిస్తూ యూసుఫ్‌గూడ సర్కిల్ అధికారులు, సిబ్బంది విధుల్ని బహిష్కరించారు. యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఏ.బాలరాజ్‌ను రహ్మత్‌నగర్ కార్పొరేటర్



సీఎన్ రెడ్డి అసభ్య పదజాలంతో దూషించి దాడికి యత్నించారు. తన అనుచరులతో కలిసి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి చేసిన దౌర్జన్యాలు, దాదాగిరిని నిరసిస్తూ యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయం ఎదుట అధికారులు, సిబ్బంది ఆందోళనకు దిగారు. కార్పొరేటర్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని.. లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి నుంచి తమకు ప్రాణహాని ఉందని.. ఆయనతో పాటు అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# నిజంగా ఉరి తీయాల్సి వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉరి తీయాలి : నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి స్థానానికి నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు.. నిజంగా ఉరితీయాల్సి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉరితీయాలి అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. హామీలు ఇచ్చి ఎగ్గొట్టినందుకు, పచ్చబడ్డ తెలంగాణను ఎండబెట్టినందుకు, రూ.15 వేలు రైతుభరోసా ఎగ్గొట్టినందుకు, రూ.4000 వేల ఫించన్ ఇవ్వనందుకు, క్వింటాలుకు బోనస్ రూ.500 బోనస్ ఎగ్గొట్టినందుకు మీ ప్రభుత్వాన్ని ఉరితీయాలి. రెండు లక్షల ఉద్యోగాలు ఏడాది లోపల ఇస్తామని ఇవ్వనందుకు మీ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు ఉరితీయాలి. విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని ఇవ్వనందుకు మీ ప్రభుత్వాన్ని ఉరితీయాలి అని నిరంజన్ రెడ్డి అన్నారు. పదేళ్లలో పూర్తి చేసిన ప్రాజెక్టుల గురించి చెప్పమంటారు.. తెలంగాణలో ప్రాజెక్టులను పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వానికి నీటి మీద, నీటి ప్రాజెక్టుల మీద, పరివాహక ప్రాంతాల మీద అవగాహన, చిత్తశు




ద్ధి లేదు. పాలమూరులో నాలుగు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వం .. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డంకులు వేసినా రూ.32,500 కోట్లతో పనులు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మిగిలిన పనులు పూర్తి చేయకుండా రేవంత్ రెడ్డి ఏడాదిన్నరగా కాలయాపన చేస్తున్నారు.. పాలమూరు ఎత్తిపోతల పనులను ఏ కారణం చేత ఎందుకు ఆపారో రేవంత్ ప్రజలకు చెప్పాలి. నీళ్లు లేని చోట కొడంగల్ ఎత్తిపోతల చేపట్టారు.. దాని భవిష్యత్తు ఏమవుతుందో వేచిచూడాలి అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ చేతగాని తనాన్ని, ఏపీకి అనుకూలంగా ఉన్న ప్రభుత్వ వైఖరిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ మీద, హరీష్ రావు మీద నెపం పెడుతున్నారు.. రేవంత్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా హర్షించరు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకున్నది. పొరుగు రాష్ట్రాలతో సఖ్యతగా ఉండడం పాలకుల లక్షణం.. కానీ తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్, కేసీఆర్ పట్టుబడతారు అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఓట్లకు ఓట్లకు మధ్య రైతు బంధు : వేమిరెడ్డి నర్సిరెడ్డి

**శాలిగౌరారం, జూన్ 19 :** కేసీఆర్ ప్రభుత్వం రైతుల మేలు కోరి నాట్లకు నాట్లకు మధ్యన రైతు బంధు డబ్బులను ఖాతాలో జమ చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు ఓట్లకు మధ్యన రైతు భరోసా పేరుతో రైతులను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని శాలిగౌరారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వేమిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుతో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే సత్తా లేక ఓట్ల కోసం రేవంత్ సర్కార్ కొత్త నాటకం ఆడుతుందని విమర్శించారు. రైతు భరోసా పేరుతో ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి కేసీఆర్ చూపిన బాటలోనే ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు



చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందన్నారు. దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు ఇస్తామని చెప్పి నేటికి వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. రైతు భరోసా వేయడం కూడాఎన్నికలస్టంట్‌లో భాగమేనని పేర్కొన్నారు

# గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వినతి

**కొత్తగూడెం అర్బన్, జూన్ 19 :** భద్రాద్రి కోతగూడెం జిల్లాలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని సేవాలాల్ బంజారా సేన నాయకులు ఎస్టీ ట్రైబల్ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను గురువారం కలిసి విన్నవించారు. ఢిల్లీలోని ట్రైబల్ కమిషన్ కార్యాలయంలో సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ గిరిజన సమస్యలపై వినతి పత్రం అందజేసి మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సమస్యలు గురించి వివరించినట్లు చెప్పారు. జిల్లాలో ఏజెన్సీ ఏరియా 1/70 యాక్ట్, పీసా చట్టంను అధికారులు పకడ్బందీగా అమలు పరచడం లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరలు భూ కబ్జాలకు పాల్పడి అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు



చెప్పారు. అదుపు చేయాల్సిన జిల్లా అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జరుగుతున్నటువంటి అక్రమాలపై జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టి సారించి గిరిజన ప్రజలకు న్యాయం చేకూర్చాలని కోరారు. విజ్ఞాపనలపై హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించినట్లు, వీలు చూసుకుని జిల్లాకు స్వయంగా వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో గిరిజన నాయకులు నునావత్ రాంబాబు నాయక్, టీడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడోత్ హత్తి రామ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య రవి రాథోడ్ నాయక్, మాజీ సర్పంచ్ భుక్యా పాపనాయక్ ఉన్నారు.

# బాసర గోదావరి నదిలో పోలీసుల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

**బాసర :** విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకుగాను బాసర గోదావరి నది( నిర్మల్ జిల్లా పోలీసులు మాక్ డ్రిల్ ( నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల పర్యవేక్షణ లో టీమ్ శివంగి, స్పెషల్ టీమ్ ఆధ్వర్యంలో సుమారు రెండు గంటల పాటు గోదావరి నదిలో స్పెషల్ బోట్ల సహాయంతో శిక్షణ ఇచ్చారు. ప్రకృతి విపత్తులు ఎదురైన సమయంలో వరద నీటిలో ప్రాణాలు ఎలా



కాపాడాలో కళ్లకు కట్టినట్టు చూపించారు .లోతైన నీటి ప్రాంతాల్లో మాక్ డ్రిల్ ద్వారా రెస్క్యూ టీం పనివిధానాన్ని వివరించారు. విపత్తు లు సంభవించిన సమయంలో ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో డీడీఆం ఎఫ్ ఏర్పాటైందని, భద్రతా పరంగా ఎలాంటి సమస్య లు ఎదురైనా జిల్లా పోలీస్ యంత్రాంగం అందుబాటులో ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. బాసర గోదావరి తీర ప్రాంతంలో మరోసారి ప్రాణ నష్టం జరుగకుండా ఆలయ, రెవెన్యూ సిబ్బంది సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు.

# శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

**తిరుమల :** తిరుమల కు వచ్చే భక్తులకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుడ్‌న్యూస్ తెలిపింది. తిరుమలలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్‌ఆర్టీసీఉచిత సర్వీసును అందుబాటులోకి తీసుకొంచిందని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ( తెలిపారు. తిరుమలలోని అశ్విని ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఉదయం ఆర్టీసీ బస్సుల ఉచిత ట్రిప్పులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్రైవేట్ వాహనాలు భక్తుల నుంచి వసూలు చేస్తున్న అధిక ఛార్జీలను అరికట్టడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులు త్వరితగతిన బస్సులను ఉచితంగా తిప్పేందుకు ముందుకు రావడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఈ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని చెప్పారు . ఈ ఉచిత ట్రిప్పుల ద్వారా భక్తులకు, ఆర్టీసీకి అదనపు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే టీటీడీ



శ్రీవారి ధర్మ రథాల ద్వారా తిరుమలలో ప్రతిరోజూ 300 ట్రిప్పులను తిప్పుతోందని చెప్పారు. ఆర్టీసీ బస్సులు తోడవ్వడంతో అదనంగా 80 ట్రిప్పులు తిప్పేందుకు అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రతి రెండు నిమిషాలకు బస్సులు అందుబాటులోకి రావడంతో ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతమవ్వడంతో పాటు బహుముఖ ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. భక్తులు బస్టాండ్ వద్దకు రాకుండా తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులను ఎక్కడం ద్వారా నేరుగా తిరుపతికి వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. తిరుమలలో ఏ ప్రాంతంలో బస్సు ఎక్కినా తిరుమల నుంచి తిరుపతికి మాత్రమే ఛార్జీలు ఉంటాయని, ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా ఉచితంగా ఈ సర్వీసులను భక్తులు వినియోగించుకోవాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పైడి చంద్రశేఖర్, టీటీడీ ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవో లోకనాథం, తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటరావు, తిరుమలలో డిప్యూటీ సీటీఎం విశ్వనాథ్, డిప్యూటీ సీఎంఈ బాలాజీ, అలిపిరి డిపో మేనేజర్ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నా కాళ్లు పట్టుకుంటే ఎమ్మెల్యే అయిండు..

# మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సంచలన వ్యాఖ్యలు

**పోచమ్మ మైదాన్ :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి(%ఖశీఅఖు వీబతీఖుశ్రీఱ%) సంచలన వ్యాఖ్యలు చేశారు. 75 ఏండ్ల ముసలోడు రేవూరి ప్రకాశ్‌రెడ్డి నా కాళ్లు పట్టుకుంటే ఎమ్మెల్యేను చేశానని కొండా మురళి పేర్కొన్నారు. గురువారం వరంగల్‌లోని పోచమ్మమైదాన్ సెంటర్‌లో జరిగిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కొండా మురళి రేవూరిపై విరుచుకుపడ్డారు. పరకాల నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో తన కూతురు సుస్మితా పటేల్ పోటీ చేస్తుందని ప్రకటించారు. వరంగల్ తూర్పులో కొండా సురేఖ మరోసారి పోటీ చేస్తుందని, తనకు పార్టీ ఎమ్మెల్సీగా మరోసారి అవకాశం వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం ఇస్తే ఎంత ఖర్చు పెట్టి అయినా సరే గెలుస్తానని కొండా



మురళి సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే కొంతమంది నాయకులు 15 సంవత్సరాలు టిడిపి వెంట ఉండి చంద్రబాబును ఓడించారని.. ఎవరైనా మీసాలు, గడ్డం తీయించుకుంటారు. కానీ, ఆయన కనుబొమ్మలు కూడా తీయించుకుంటారని పరోక్షంగా రేవూరిని విమర్శించారు. మళ్లీ కేసీఆర్ వెంట ఉండి ఆయనను తప్పు తోవ పట్టించి నాశనం చేశారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి ఏమి చేస్తారో తెలియదని చెప్పుకొచ్చారు

# జిల్లా కేంద్రాన్ని విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ రూరల్ :** నాగర్ కర్నూల్ జిల్లాను ఎడ్యుకేషన్ హబ్( %జుఔబఝఅశీఅ ష్త్రబఎ%) గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ( %మీూూ ఖుయివంష్త్ర =వఃుఎ% ) పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచాక 18 నెలల కాలంలోనే కళాశాలను మూడు భయాందోళన చెందుతున్నారని స్థానిక ప్రిన్సిపల్ తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. కళాశాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నిధుల మంజూరికి ముఖ్యమంత్రిని కోరడంతో రూ. 9 కోట్లు మంజూరు అయిందని, ఏ చదువైనా నాగర్ కర్నూల్ జిల్లాలోనే చదువుకొనేలా విద్యా కేంద్రాలు ఏర్పాటు చేపడుతామన్నారు. కళాశాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నిధుల మంజూరికి అనంతరం కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు ఎమ్మెల్యేను శాలువా, పూల బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, ప్రిన్సిపాల్ మాధవి , మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, రాజ్ కుమార్, నిజాముద్దీన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు.. అర్హత ఉండీ రైతుభరోసా పడనివారు వ్యవసాయ అధికారులను కలవండి: మంత్రి తుమ్మల



హైదరాబాద్, జూన్ 19 రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. ఈ క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం అందుతుందని తెలిపారు.

## మెడికల్ కాలేజీల్లో 612 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఆమోదం.. ఎన్ఎంసీ నోటీసులతో సర్కారులో కదలిక



హైదరాబాద్, : వైద్య కళాశాలల్లో సిబ్బంది కొరతపై ఇటీవల ఎన్ఎంసీ 26 మెడికల్ కాలేజీలకు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సర్కారు దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వైద్య కళాశాలల్లో 612 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీకి మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆమోదం తెలిపింది34 మెడికల్ కాలేజీల్లో 1323 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు అవసరమని డీఎంఈ ప్రతిపాదించగా తొలి విడతగా 612 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆమోదం తెలిపినట్టు తెలిసింది. ప్రొఫెసర్లుగా కొనసాగుతున్న 56 మందికి అదనపు డీఎంఈ గా బాధ్యతలు ఇవ్వనున్నట్టు సమాచారం. ఇక ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్లను రద్దు చేసిన విషయం తెలిసిందే.

## అరక్ న్యూక్లియర్ రియాక్టర్‌పై బాంబు దాడి చేసిన ఇజ్రాయిల్.



టెల్ అవివ్: ఇరాన్‌లో ఉన్న అరక్ న్యూక్లియర్ హెవీ వాటర్ రియాక్టర్పై .. ఇజ్రాయిల్ వైమానిక దళం బాంబు దాడి చేసింది. ఈ విషయాన్ని ఐడీఎఫ్ కన్ఫర్మ్ చేసింది. అయితే ప్రస్తుతం అరక్ న్యూక్లియర్ రియాక్టర్ .. ఇన్‌యాక్టివ్‌గా ఉన్నది. అత్యంత శుద్ధీకరించిన ప్లుటోనియంను ఆ రియాక్టర్‌లో తయారు చేస్తున్నట్లు ఇజ్రాయిలీ రక్షణ దళాలు వెల్లడించాయి. ప్లుటోనియం ద్వారా అణ్వాయు ధాలను రూపొందించనున్నారు. ప్లుటోనియం ప్రొడక్షన్‌కు కారణమైన కేంద్రంపై దాడి జరిగినట్లు ఇజ్రాయిల్ ఛెప్పింది. దీని వల్ల మళ్లీ రియాక్టర్‌ను కానీ న్యూక్లియర్ వెపన్స్ డెవలప్మెంట్ కోసం కానీ ఆ రియాక్టర్‌ను వాడరాదన్న ఉద్దేశంతో అటాక్ చేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. ఇజ్రాయిల్ 40 ఫైటర్ విమానాలతో తాజాగా దాడి చేసింది. అరక్ హెవీవాటర్ రియాక్టర్‌తో పాటు ఇతర మిలిటరీ కేంద్రాలను కూడా ఐడీఎఫ్ టార్గెట్ చేసింది. అరక్‌తో పాఉ నటాంజ్ అణు కేంద్రంపై కూడా ఇజ్రాయిల్ దాడి చేసింది. ఈ సైట్‌లో అణ్వాయుధాలకు అవసరమైన కాంపోనెంట్స్ తయారు చేస్తారు.

## ప్లాంటేషన్ సర్వేను అడ్డుకున్న పోడు రైతులు



వీర్నపల్లి, : ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూములను అటవీ శాఖ అధికారులు ప్లాంటేషన్ కోసం సర్వే చేయడం సరికాదని పోడు రైతులు మండిపడ్డారు. వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామంలో 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో మొక్కలు నాటేందుకు అటవీశాఖ అధికారులు బుధవారం సర్వే చేపట్టారు. విషయం తెలుసుకున్న అన్ని కులాల రైతులు అక్కడికి చేరుకొని మొక్కలు నాటొద్దని అధికారులను వేడుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2005 సంవత్సరం తర్వాత ఆక్రమణకు గురైన అటవీ భూమిలో ప్లాంటేషన్ కోసం సర్వే చేస్తున్నామని అటవీశాఖ సెక్షన్ అధికారి పద్మలత రైతులకు వివరించారు. పోడు పట్టాల కోసం ప్రభుత్వాలను వేడుకుంటున్నామని ఏళ్ల క్రితం సాగుచేసిన భూములను అధికారులు సర్వే చేయడం సరికాదన్నారు. అధికారులు సర్వేను ఆపకపోతే పురుగుల మందు తాగే పరిస్థితి వస్తుందని రైతులు పేర్కొన్నారు. అక్కడి నుంచి రైతులను పంపించేందుకు అటవీ సిబ్బంది ప్రయత్నించినా వినకపోవడంతో అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.

## రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తులు



కారేపల్లి, జూన్ 19 : ఖమ్మం జిల్లా కారేపల్లి మండల పరిధిలోని రేలకాయలపల్లి గిరిజన బాలుర వసతి గృహంలో సీట్లు భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూనావత్ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పాఠశాలలో గురువారం పాఠశాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 6, 7, 8, 9, 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు డి.భిక్షం, బి.వెంకటేశ్, జి.సక్రాం, ఎం.రాం బాబు, జి.వీరన్న, ధరావత్ సుశీల, జి.శ్యామల, డి.తార, సిహెచ్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## సూర్యాపేట - పల్నాడు జిల్లాలకు బస్సు సౌకర్యం




హుజూర్‌నగర్ ) తెలుగు రాష్ట్రాల మధ్య పల్లె వెలుగు బస్సును ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. సూర్యాపేట-పల్నాడు జిల్లాల మధ్య అధికారు లు పల్లెవెలుగు బస్సును ప్రారంభించారు. మే 24న ఆంధ్రజ్యోతిలో 'వంతెన ఉన్నా బస్సులు ఏవీ" అనే వార్త కథనానికి అధికారులు స్పం దించారు. కోదాడ ఆర్టీసీ డిపో అధికారులు ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు రీజనల్ మేనేజర్‌తో మాట్లాడి రెండు రాష్ట్రాల మధ్య బస్సును కోదాడ డిపో మేనేజర్ శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. 2013లో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో రూ. 50 కోట్లతో మట్టపల్లి వద్ద లక్ష్మీనర్సింహాస్వామి బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించగా 2014 నాటికి పూర్తి చేశారు. నేటికీ ఈ వంతెనను అధికారికంగా ప్రారంభించకపోయినా రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు జరుగుతున్నాయి. మంత్రి ఉత్తమ్ ఆధ్వర్యంలో 20 13లో ఈ వంతెనకు ఉమ్మడి ఏపీ గవర్నర్‌గా ఉన్న నర్సింహన్ శంకుస్థాపన చేశారు. గడిచిన 12 ఏళ్లుగా బ్రిడ్జి పూర్తిచేసినా ఆర్టీ సీ అధికారులు ఈ వంతెన మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించలేదు. పన్నెండేళ్ల తర్వాత మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉత్తమ్ ఆదేశాల మేరకు బస్సు రవాణా సౌకర్యం కల్పించడం గమనార్హం. ప్రయాణం ఇలా..కోదాడ నుంచి చిలుకూరు, హుజూర్‌నగర్, మఠంపల్లి, పెదవీడు, మట్టపల్లి లక్ష్మీనర్సింహాస్వామి వంతెన మీదుగా ఏపీలోని పల్నా డు జిల్లాలో గల తంగెడ, ముత్యాలంపాడు, దాచేపల్లి వరకు అధికారులు బస్సు సౌకర్యాన్ని ప్రారంభించడం విశేషం. కోదాడ నుంచి హుజూర్‌నగర్ మీదుగా దాచేపల్లి వరకు 58 కిలోమీట ర్ల దూరం ఉంటుంది. కాగా ప్రతి రోజు కోదాడ నుంచి ఉదయం 7.30 నుంచి బయలుదేరి 9 గంటలకు దాచేపల్లికి చేరుకుంటుంది. కాగా తిరిగి ప్రతిరోజు మూడు ట్రిప్పులు బస్సు సౌక ర్యం కల్పించారు. గతంలో దాచేపల్లికి వెళ్లాలంటే హుజూర్‌నగర్ నుంచి మిర్యాలగూడ మీదుగా దాచేపల్లికి వెళ్లాల్సి ఉండేది. బస్సు సౌకర్యం కల్పించడంతో తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం మెరుగు పడిందని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

## తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. మండిపడ్డ నిరంజన్ రెడ్డి



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టేందుకే ఎక్కువ ప్రయత్నం చేస్తున్నది అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. బనకచెర్ల ద్వారా ఆంధ్రాకు సాగునీటిని తరలించుకు పోయే ప్రయత్నాలకు ఈ ప్రభుత్వం సహకరిస్తుంది అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించిన తర్వాతనే ఈ ప్రభుత్వం బనకచెర్ల విషయంలో స్పందించింది. అఖిలపక్ష సమావేశంలో రాజకీయాలు మాట్లాడడంతో పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆయన సమావేశం నుండి బయటకు వచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీ, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అయిన వద్దిరాజును కించపరిచినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడారు. సీఎంకు ఈ విషయంలో ఏదో పాండిత్యం ఉన్నట్లు మాట్లాడారు. బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఏదో సాధించినట్లు వారిని పొగిడారు అని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి నిదర్శనం..కేంద్ర అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఒప్పందంగా చిత్రీకరించడం సీఎం రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి నిదర్శనం.. సమావేశంలో ఎవరు ఏం మాట్లాడినా రికార్డ్ చేస్తారన్న విషయం తెలియకపోవడం విడ్డూరం. మొత్తం సమావేశంలో బనకచర్లను ఖచ్చితంగా అడ్డుకుని తీరతాం అన్న విషయాన్ని రేవంత్ రెడ్డి ఎందుకు చెప్పడం లేదు..? పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.32,500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఖర్చు చేసింది.. ఇక్కడ కేవలం 172 ఎకరాలు మాత్రమే సేకరించాల్సి ఉంది.. ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తయ్యాయి. పాలమూరు కరువును శాశ్వతంగా రూపుమాపే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. మిగిలిన పనులు పూర్తి చేసి వెంటనే నీటి కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని పట్టించుకోవడం లేదు అని నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి హోదాకు అది తగదు..రేవంత్ మాట్లాడే భాష ఆయనకు అందంగా అనిపించవచ్చు.. కానీ ముఖ్యమంత్రి హోదాకు అది తగదు.. మీరు మాట్లాడే భాష మీ వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది. కృష్ణా నీళ్ల విషయంలో తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది.. తెలంగాణ పోరాటమే నీళ్ల కోసం జరిగింది.. ఏపీలో కేవలం తెలుగుగంగకు మాత్రమే నీటి కేటాయింపు ఉంది.. కానీ ఆంధ్రాలో 300 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లు నిర్మించుకున్నారు.. ప్రస్తుతం కృష్ణా నదిలో తగినంత నీరు అందుబాటులో లేదు. కృష్ణా బేసిన్‌కు కాళేశ్వరం ద్వారా సాగునీటిని తరలించాలన్న ఆలోచన కేసీఆర్‌కు ఉన్నది. తెలంగాణ ప్రయోజనాలు, ఇక్కడి అవసరాలు తీరిన తర్వాత మిగిలిన ప్రాంతాలకు సాగునీరు ఇస్తామని కేసీఆర్ అన్నారు.. దీనికి నిన్న, నేడు, రేపు ఎప్పటికి కట్టుబడి ఉంటాం అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుంటే, తెలంగాణ తేకుంటే రేవంత్ రెడ్డి ఎక్కడ..?కేసీఆర్ లేకుంటే, తెలంగాణ తేకుంటే రేవంత్ రెడ్డి ఎక్కడ ప్రభుత్వ ఉద్దేశం ఏంటో చెప్పాలి.. కానీ అధికారుల ముందు రాజకీయాలు ఎలా మ్టాట్లాడతారు? బనకచెర్ల ప్రాజెక్టు నేపథ్యంలో నాగార్జున సాగర్ కాలువలను వెడల్పు చేస్తున్నది.. ఇది రాష్ట్ర విభజన చట్టానికి ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కోరడం లేదు? అపెక్స్ సమావేశం ఏర్పాటు చేయకుంటే ప్రాజెక్టులకు అనుమతులు ఎలా వస్తాయి? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి సాగునీటి అవసరాల గురించి ఏ మాత్రం అవగాహన లేదు..బనకచర్ల ప్రాజెక్టుకు ఎలాంటి ఫీజబులిటీ లేకున్నా ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించగానే రూ.82 వేల కోట్లు ఖర్చయ్యే పథకానికి నిదర్శనం.. తెలంగాణ మీద బీజేపీకి ఉన్న కక్షకు ఇది నిదర్శనం.. ఇది తెలంగాణకు గొడ్డలిపెట్టు. కనీసం తెలంగాణను సంప్రదించాలన్న రెడ్డికి ఈ రాష్ట్ర ఈ సాగునీటి అవసరాల గురించి ఏ మాత్రం అవగాహన లేదు.. మీడియా సమావేశంలో రేవంత్ అడ్డగోలుగా మాట్లాడుతుంటే మంత్రులు వారించరా? అని మాజీ మంత్రి ప్రశ్నించారు. చంద్రబాబుకు ఎందుకు లేఖ రాయడం లేదు?నిజంగా రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అయితే ఇన్నేళ్లు మేము సాగునీళ్లు కోల్పోయినం అని అధికారంలోకి వచ్చిన మొదటిరోజే కేంద్రానికి నీళ్లను కేటాయించాలని లేఖ రాయ్యాల్సింది. గోదావరి నుండి బనకచర్లకు నీళ్లను తీసుకపోతున్న నేపథ్యంలో మరి ఇప్పటికే కృష్ణా నది నుండి నీళు తీసుకుపోతున్నందున ఇక మీదట కృష్ణా నది నుండి నీళ్లు తీసుకుపోవద్దని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు ఎందుకు లేఖ రాయడం లేదు? ప్రభుత్వానికి ఒక విధానం లేదా? ఇప్పటి వరకు తీసుకువెళ్తున్న నీళ్లను బంద్ పెట్టాలని ఎందుకు అడగడం లేదు? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

## ప్లాన్ ఏ విఫలమైతే ప్లాన్ బీ సిద్ధం.. బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌కు బెదిరింపులు



బెంగళూరు దేశంలో వరుస బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోసారి ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఆగంతకులు విమానాశ్రయ భద్రతా దళానికి బెదిరింపు మెయిల్ పంపారు. టాయిలెట్ పైప్‌లైన్‌లో బాంబు ఉంచినట్లు అందులో పేర్కొన్నారు. ఒకవేళ ప్లాన్ ఏ విఫలమైతే, తమ వద్ద ప్లాన్ బీ ఉందని హెచ్చిరించారు. అంతేకాదు 'ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ఉరితీయడం తప్పు' అంటూ అందులో ప్రస్తావించారు. బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన అధికారులు విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. దీంతో అది నకిలీ బెదిరింపులుగా నిర్ధరించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఐడీ ఆధారంగా ఆగంతకులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపులు రావడం ఈ నెలలో ఇది మూడోసారి కావడం గమనార్హం. జూన్ 13, జూన్ 16 తేదీల్లో కూడా ఇలాంటి బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఇక ఈనెల 6వ తేదీన బెంగళూరులోని కోరమంగళలో గల ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం, సీఎం నివాసానికి ఇదే విధమైన బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఐఈడీలతో ఆత్మాహుతి బాంబర్లు దాడి చేస్తారని హెచ్చరించారు. ఆయా ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బావాజీ మఠంలో బంజారా పీఠాధిపతులకు పూజలు చేసే అవకాశం కల్పించండి.. టీటీడీ చైర్మన్‌కు ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తి



హైదరాబాద్ : తిరుపతి హతిరామ్ బావాజీ మఠంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన బంజారా పీఠాధిపతులకు పూజలు చేసే అవకాశం కల్పించాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని వివిధ బంజారా పీఠాధిపతులతో కలిసి గురువారం హైదరాబాద్‌లో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును ఎమ్మెల్సీ కవిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 30న హతిరామ్ బావాజీ జయంతి సందర్భంగా బంజారా (సుగాలి, లంబాడీ) పీఠాధిపతులు, పూజారులకు మఠంలో ప్రత్యేకంగా పూజలు చేసే అవకాశం కల్పించడంతో పాటు నైవేద్యం సమర్పించడానికి ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే హతిరామ్ బావాజీ పీఠం నిర్వాహకులు, గిరిజన పీఠాధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హామీ ఇచ్చారు. హతిరామ్ బావాజీ మఠంలో పూజలు చేయడానికి, హారతి ఇవ్వడానికి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. 30న హతిరామ్ బావాజీ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేయడానికి, నైవేద్యం సమర్పించడానికి కల్పిస్తామని టీటీడీ చైర్మన్ హామీ ఇచ్చారు.

## కేంద్ర పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు : చల్లా శ్రీలతరెడ్డి



గరిడేపల్లి, జూన్ 19: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి అన్నారు. గత 11 ఏళ్లలో కేంద్రం ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్, పీఎం కిసాన్, ఉజ్వలా యోజన, జనధన్, ముద్రా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచినట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం, కీతవారిగూడెం గ్రామంలో బీజేపీ గరిడేపల్లి మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం బీజేపీ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సభలో ఆమె మాట్లాడుతూ.. మోదీ పాలనలో దేశ భద్రత బలోపేతం అయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు ప్రతి నెలా 5 కిలోల నాణ్యమైన సన్న బియ్యం అందుతున్నట్లు చెప్పారు. గత 11 ఏళ్లలో కేంద్రం ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్, పీఎం కిసాన్, ఉజ్వలా యోజన, జనధన్, ముద్రా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచినట్లు తెలిపారు. ఈ పథకం ప్రధాని మోదీకి సామాన్యులపై ఉన్న నిబద్ధతను స్పష్టం చేస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో కార్యాచరణ వేగవంతం చేయాలని, ఈ సభలో ఆమె మాట్లాడుతూ.. మోదీ పాలనలో దేశ భద్రత బలోపేతం అయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు ప్రతి నెలా 5 కిలోల నాణ్యమైన సన్న బియ్యం అందుతున్నట్లు చెప్పారు. యువతను పార్టీలో చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.

# ఎయిర్ ఇండియా కీలక ప్రకటన
## అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో కోత



దేశీయ దిగ్గజ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన అంతర్జాతీయ విమాన సేవలను తాత్కాలికంగా తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. వైడ్‌బా డీ విమాన కార్యకలాపాలను జులై మధ్య వరకూ తగ్గించనున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. సుమారు 15 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. వైడ్‌బాడీ బోయింగ్ 777 విమానాల్లో మరింతగా రక్షణ తనిఖీలు చేపట్టనున్నట్లు వెల్లడించింది. అనేక సంక్లిష్ట సవాళ్ల మధ్య మెరుగైన సామర్థ్యం, ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ఎయిర్ ఇండియా తన ప్రకటనలో స్పష్టం చేసింది. బోయింగ్ 777 విమానాల్లో చేపట్టే ఈ ప్రత్యేక తనిఖీల ద్వారా ప్రయాణ భద్రతను మరింత పటిష్టం చేయడమే తమ లక్ష్యమని ఎయిర్ ఇడియా అధికారులు తెలిపారు. టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ఎయిర్ ఇండియా సమస్యల వలయంలో చిక్కుకొన్నది. మొన్న జరిగిన విమాన ప్రమాదం ఘటన మరవకముందే ఈ సంస్థకు చెందిన పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటం చర్చనీయాంశంగా మారింది. దీంతో సంస్థ ఎయిర్ ఇండియా విమానాల్లో రక్షణ తనిఖీలు చేపడుతోంది. ఈ క్రమంలో నిర్వహణపరమైన ఇబ్బందులతో గడిచిన ఆరు రోజుల్లో సంస్థకు చెందిన దాదాపు 83 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయినట్లు సమాచారం.

# బనకచర్ల వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లా ఎడారి..! : పెద్ది సుదర్శన్ రెడ్డి

**హనుమకొండ :** గోదావరి %-% బనకచర్ల లింకు ప్రాజెక్టు వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లా ఎడారిగా మారనుందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరి, కృష్ణా జలాల గురించి తెలియని వాడు.. తెలంగాణ నీటి వనరులను ఎలా కాపాడుతాడు అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. హనుమకొండ జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి వెకిలి మాటలను ఖండిస్తున్నాం. చిన్న పగుళ్ల సాకు చూపి కాళేశ్వరం కూలిపోయిందన్నారు. కాంగ్రెస్ పొలాలను ఎండగొట్టింది. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తూ ఓట్ల రాజకీయం చేస్తున్నారు.. రేవంత్ రెడ్డి వేసే డబ్బులు రైతు భరోసా కాదు ఎన్నికల భరోసా అని సుదర్శన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రకారంగా ఇప్పటివరకు రైతులకు ప్రతి ఎకరాకు రూ. 25000 బకాయి పడ్డది. ఆ నగదు రైతుల ఖాతాలో వేస్తేనే కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నట్టు. రైతులు చైతన్యవంతులు, తెలివిగలవారు, కాంగ్రెస్ ఎన్నికలప్పుడే రైతుబంధు వేస్తుందని అర్థం చేసుకున్నారు. సీఎం రేవంత్‌కు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణకు హక్కుగా రావాల్సిన నీటి వనరులపై కనీసం అవగాహన లేదు అని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు నీరందించే దేవాదుల ప్రాజెక్టు ఏ బేసిన్‌లో ఉందో కూడా రేవంత్ రెడ్డికి అవగాహన లేని వీరా తెలంగాణ హక్కులను కాపాడేది. ఉమ్మడి వరంగల్,



కరీంనగర్, ఖమ్మం జిల్లాలను ఎడారిగా మార్చే బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా తాగు, సాగునీటి అవసరాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించుకున్న, అభివృద్ధి పరుచుకున్న పాకాల, ఘణపురం, లక్నవరం రిజర్వాయర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేయడానికి తప్పు పడుతున్నాం. కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ ప్రజల హక్కుగా రావలసిన నీటి వనరులను కాపాడే చిత్తశుద్ధి లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక మంత్రులు సీతక్క, సురేఖలు, ఎమ్మెల్యేలు, కనీసం నోరు మెదపడం లేదు అని సుదర్శన్ రెడ్డి ధ్వజమెత్తారు. కుట్రపూరితంగా కాళేశ్వరంలో నీటిని నిల్వ చేయకపోవడం వల్ల ఎస్సారెస్పీలోని డీబీఎం 38 కాల్వ పూర్తిగా ఎండిపోయి రైతుల పొలాలు ఎండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మార్చినాటికే నీళ్ళు ఇవ్వలేమని చేతులెత్తేశారు. అదే కేసీఆర్ హయాంలో ఎర్రటి ఎండలు మే నెలలో సైతం నీటిని విడుదల చేసిన ఘనత దక్కుతుంది. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు తెలంగాణ ప్రజల అవసరాలు తెలియని రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ప్రయోజనాలను ఎలా కాపాడుతాడు. రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు నీటి దోపిడీకి గోదావరి బనకచర్ల కడుతుంటే రేవంత్ రెడ్డి ఎలా అడ్డుకుంటాడు. రేవంత్ రెడ్డి వారి గురువు చంద్రబాబు నాయుడు ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాడు. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి గోదావరి, కృష్ణా జిల్లాలపై కనీస అవగాహన లేకుండా.. పరిపాలన సాగిస్తున్నందుకు తెలంగాణ ప్రజల హక్కులను కోల్పోయేలా చేస్తున్నందుకు వారు ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, నాయకులు తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, నార్లగిరి రమేష్, పులి రజనీకాంత్, బండి రజనీ కుమార్, శోభన్ కుమార్, నయీముద్దీన్, సల్వాజి రవీందర్రావు, జానకి రాములు, అఫ్జల్, రామ్మూర్తి, (పెద్ది) మూటిక రాజు, రాజ్ కుమార్, శరత్ చంద్ర, వీరస్వామి, రాకేష్, శ్రవణ్, పాల్గొన్నారు.

# గోల్కొండ లక్ష్మికి ఎమ్మెల్యే కూనంనేని నివాళి

**రామవరం, జూన్ 19 :** సారా వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గోల్కొండ లక్ష్మి (89) మరణం తీరని లోటు అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో నివసించే గోల్కొండ లక్ష్మి గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. పరిస్థితి విషమించడంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. విషయం తెలిసిన ఎమ్మెల్యే కూనంనేని రుద్రంపూర్‌లోని ఆమె నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు, లక్ష్మి సిపిఐ పార్టీలో క్రియాశీలకంగా ఉండడమే కాకుండా, మహిళా



సమాఖ్య సభ్యురాలుగా మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిందని తెలిపారు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటమే ఆమె అజెండాగా పనిచేశారని కొనియాడారు. నివాళు లర్పించిన వారిలో సిపిఐ పార్టీ నాయకులు సాబీర్ పాషా, గనిగళ్ల వీరస్వామి, వంగ వెంకట్, రమణమూర్తి, కొవ్వూరి రాజేశ్వరరావు, సందిరి గోపాల్, మైలా రాజేశ్వరరావు, ముంతాజ్, లక్ష్మి ఉన్నారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు

**అమరావతి :** ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు పై పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌సత్తెనపల్లి మండలం రెంటపాళల్లో వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి పోలీసులు పరిమిత వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారు. అయితే పరిమితి దాటి పోవడంతో కొర్రపాడు వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలను నిలిపివేశారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న అంబటి, తన సోదరుడు మురళి, కార్యకర్తలు బారికేడ్ల వద్ద ఉన్న పోలీసులను నిలదీశారు.



వారితో వాగ్వాదానికి దిగారు. ఒక దశలో బారికేడ్లను తోసేసి పోలీసులను నెట్టివేశారు. ఈ సందర్భంగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించి దాడి చేశారంటూ 188,332, 353, 427 సెక్షన్ల కింద అంబటిపై సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. అదే విధంగా జగన్ పర్యటనలో నిబంధనలు అతిక్రమించారన్న కారణంగా సత్తెనపల్లి పట్టణ పోలీసులు వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు.

# యుద్ధాలు వీడి శాంతి బాటలో నడవాలి :
## గణపతి సచ్చిదానంద స్వామి

**తిరుమల :** యుద్ధాలతో సాధించేది ఏమి లేదని, శాంతి మార్గమే అందరికి శరణ్యమని గణపతి సచ్చిదానంద స్వామి అన్నారు. బుధవారం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సందర్భంగా మీడియాతో మాట్లాడారు. అంతకుముందు సచ్చిదానంద స్వామిని ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలం పూర్వకంగా స్వాగతం పలికారు. రంగనాయక మండపంలో తీర్ధప్రసాదాలు అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరినొకరు కొట్టుకోవడం వల్ల ఉపయోగాలు లేవని అన్నారు. యుద్ధాల వల్ల అందరికి బాధ కలుగుతుందని, అనేక రకాలుగా నష్టాలు వస్తాయని అన్నారు. యుద్ధాలు చేస్తున్న వారికి సద్బుద్ధి ఇవ్వాలని, ప్రజలచే ఎన్నుకోబడ్డ నాయకులు ప్రజల




సంక్షేమానికి పనిచేయాలని, యుద్ధాల కోసం కాదని హితవు పలికారు. వేంకటేశ్వరుడికి ఇష్టమైన గోవులను రక్షించాలని, వాటికి ప్రతిరోజు ఆహారం ఇవ్వాలని కోరారు

# రూ.20కే 1000 లీటర్ల ఫిల్టర్ నీరు..
## ఫ్లోరైడ్ తొలగింపు వ్యవస్థను అభివృద్ధి చేసిన ఐఐటీ గౌహతి

**గౌహతి:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గౌహతి (%××+బఖుఫ్ఘ్ఆ%) పరిశోధకులు మరో ఘనత సాధించారు. భూగర్భ జలాల్లోని ఫ్లోరైడ్, ఐరన్ తొలగించే నీటి శుద్ధి వ్యవస్థను అభివృద్ధి చేశారు. (%టశ్రీబశీతీఅనవ తీవఎశీఖుశ్రీ ౦ఎం-వఎ%) సమర్థవంతమైన ఈ వ్యవస్థ ద్వారా రోజుకు 20,000 లీటర్ల వరకు కలుషిత నీటిని శుద్ధి చేయవచ్చు. సురక్షితమైన తాగునీటి సౌకర్యం లేని ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో నీటి శుద్ధి వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చు. ఐఐటీ గౌహతిలోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగం హెడ్, పరిశోధకుడు ముఖేష్ భారతి, పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ అసోసియేట్స్ డాక్టర్ అన్వేషన్, డాక్టర్ పియల్ మండల్, ప్రొఫెసర్ మిహిర్ కుమార్ పుర్కైట్ కలిసి దీనిపై పరిశోధన చేశారు. భూగర్భ జలాల్లోని ఫ్లోరైడ్, ఐరన్ తొలగించే నీటి శుద్ధి వ్యవస్థను అభివృద్ధి చేశారు. ప్రతిష్టాత్మక ఏసీఎస్ ప్రచురించారు. కాగా, ఈ నీటి శుద్ధి వ్యవస్థను వాస్తవ పరిస్థితుల్లో 12 వారాల పాటు పరీక్షించినట్లు ఐఐటి గౌహతి కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ మిహిర్ కే పుర్కైట్ తెలిపారు.



కలుషిత జలాల నుంచి 94 శాతం ఇనుము, 89 శాతం ఫ్లోరైడ్‌ను తొలగించిన ఫలితాలు సాధించినట్లు చెప్పారు. ఈ వ్యవస్థ ద్వారా 1000 లీటర్ల నీటి శుద్ధికి కేవలం రూ.20 ఖర్చు మాత్రమే అవుతుందన్నారు. ప్రతి ఆరు నెలలకు ఎలక్ట్రోడ్ మార్చాల్సి ఉంటుందని, తద్వారా ఈ వ్యవస్థ 15 సంవత్సరాలు పని చేస్తుందని వివరించారు. మరోవైపు అస్సాంలోని పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగం మద్దతుతో చాంగ్సరిలోని కాకతి ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ నీటి శుద్ధి వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ప్రొఫెసర్ మిహిర్ కే పుర్కైట్ తెలిపారు. సోలార్ లేదా విండ్ పవర్ ద్వారా యూనిట్‌ను ఆపరేట్ చేసే విధానం, ఉత్పత్తి అయ్యే హైడ్రోజన్ గ్యాస్ వినియోగంపై మరింతగా పరిశోధనలు చేస్తున్నట్లు చెప్పారు. రియల్ టైమ్ సెన్సార్లు, ఆటోమేటెడ్ నియంత్రణలు వంటి స్మార్ట్ టెక్నాలజీల ద్వారా తక్కువ సిబ్బందితో తాగునీటి వసతి లేని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో వీటి ఏర్పాటు, మిగతా వాటర్ ప్లాంట్స్‌తో అనుసంధానంపై కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

# సూరారం పోలీసు స్టేషన్ పరిధిలో
## రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి

**ఎ హైదరాబాద్ :** సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. షాపూర్ నగర్ నుండి సూరారం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఇసుక లోడుతో వెళ్తున్న లారీ వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు .సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని గాగిల్లాపూర్‌కు చెందిన సాయికుమార్(21)గా పోలీసులు




గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు..లారీడ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు

# ఇరాన్ మిస్సైల్ దాడిలో.. ఇజ్రాయిలీ ఆస్పత్రి ధ్వంసం

ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాడి చేసింది. గురువారం తెల్లవారుజామున మిస్సై తో అటాక్ చేసింది. అయితే ఆ దాడి వల్ల దక్షిణ ఇజ్రాయిల్‌లోని ప్రధాన ఆస్పత్రి ధ్వంసమైంది. బీర్‌షెబాలోని సోరోకా ఆస్పత్రి ఆ దాడిలో దెబ్బతిన్నది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనేక మంది గాయపడ్డారు. డ్యామేజ్ చాలా విస్తృత స్థాయిలో జరిగినట్లు ఇజ్రాయిలీ మంత్రి పేర్కొన్నారు. సోరోకా ఆస్పత్రి నుంచి దట్టమైన పొగ వస్తున్న విజువల్స్ రిలీజ్ చేశారు. ఆ ఆస్పత్రి కిటికీలు ధ్వంసం అయ్యాయి. ప్రజలు చికిత్స కోసం రావద్దు అని ఆస్పత్రి వర్గాలు ప్రకటించాయి. కావాలనే సోరోకా ఆస్పత్రిపై ఇరాన్ దాడి చేసిందని, క్రిమినల్ చర్యకు పాల్పడినట్లు ఇజ్రాయిలీ డిప్యూటీ విదేశాంగ మంత్రి తెలిపారు. ఇరాన్ దాడి చేసింది మిలిటరీ బేస్ కాదు అని, అది ఆస్పత్రి అని షారెన్ హస్కెల్ తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయిల్లోని నిగేవ్ ప్రాంతంలో ఇదే కీలకమైన మెడికల్ సెంటర్ అని షారెన్ వెల్లడించారు. ఆస్పత్రిలో జరిగిన నష్టానికి చెందిన వీడియోను కూడా పోస్టు చేసిందామె. ఇరాన్ చేసిన తాజా దాడుల్లో అనేక మంది గాయపడ్డారు. 32 మందికి పారామెడిక్స్ చికిత్స చేసినట్లు ఇజ్రాయిల్ ఎమర్జెన్సీ సర్వీస్ మేగన్ డేవిడ్ ఆడమ్(ఎండీఏ) పేర్కొన్నది . పేలుడు, పదునైన వస్తువుల వల్ల ఎక్కువ మందికి గాయాలు అయినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. సోరోకా మెడికల్ సెంటర్‌లో వెయ్యి పడకలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో ఉన్న సుమారు పది లక్షల మంది పౌరులు అక్కడ చికిత్సకు వస్తుంటారు.




# సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాల
## ఏర్పాటుకు కృషి : గురవయ్య గౌడ్




**గరిడేపల్లి, జూన్ 19 :** ప్రతీ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అనంతు గురవయ్య గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. పాపన్న ఆశయాలు, చరిత్ర గౌడ కులస్తులందరికీ తెలిసేలా భవిష్యత్ కార్యచరణ ఉండాల న్నారు. త్వరలో మండల, గ్రామ, జిల్లా కమిటీలను ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ అంజయ్యగౌడ్, కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్, చిత్తలూరి సోమయ్య, నర్సింగ్ నాగ సైదులు, వీరప్రసాద్, జనలిగల శ్రీనివాస్, వెంకన్న, పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో గతవారం ఘోర విమాన
## ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే

**. అహ్మదాబాద్** నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ ఏ-171 విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే సమీపంలోని ఓ బిల్డింగ్‌పై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 270 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటన నేపథ్యంలో దేశంలో విమానాల భద్రతపై కేంద్రం ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఎయిర్‌పోర్ట్స్ సమీపంలో విమానాల రాకపోకలకు ఆటంకంగా మారే నిర్మాణాలపై (కఠిన చర్యలు తీసుకునేందుకు వీలుగా నూతన ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. 'ఎయిర్‌క్రాఫ్ట్ (అడ్డంకుల తొలగింపు) నిబంధనలు-2025' పేరుతో రూపొందించిన ఈ ముసాయిదాలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఎయిరోడ్రోమ్ జోన్ పరిధిలో పరిమితికి మించి ఎత్తైన భవనాలు, చెట్లను కూల్చడం.. లేదా వాటి ఎత్తును తగ్గించాల్సి ఉంటుంది. విమాన మార్గాల్లో అడ్డంకుల వల్ల సంభవించే ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. నోటిఫైడ్ విమానాశ్రయాల చుట్టూ అనుమతించదగిన ఎత్తు పరిమితులను మించి ఉన్నట్లు గుర్తించిన ఏ నిర్మాణానికైనా సంబంధిత అధికారి ముందుగా నోటీసులు జారీ చేస్తారు. నోటీసు అందుకున్న 60 రోజుల్లోగా



ఆస్తి యజమానులు తమ స్థల ప్రణాళికలు, నిర్మాణ కొలతలకు సంబంధించి కీలక వివరాలను అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ నిబంధనలను పాటించకపోతే.. అధికారులే చర్యలు చేపడతారు. నిబంధనలను పాటించని యజమానులకు చెందిన నిర్మాణాలను కూల్చడం, లేదా ఎత్తు తగ్గించడం వంటి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. సరైన కారణాలుంటే మాత్రం మరో 60 రోజుల వరకు గడువు పొడిగించే అవకాశం కూడా ఉంది. ఇక కూల్చివేత లేదా ఎత్తు తగ్గింపు ఆదేశాలపై ఆస్తి యజమానులు అప్పీలు చేసుకునేందుకు కూడా వీలు కల్పించారు. నిర్దేశిత ఫారం, సహాయక పత్రాలు, రూ.1,000 రుసుముతో ఫస్ట్ లేదా సెకండ్ అప్పీలేట్ అధికారి ముందు వారు తమ వాదనలు వినిపించవచ్చు. భారతీయ వాయుయాన్ అధినియం 2024లోని సెక్షన్ 22 ప్రకారం, అధికారిక ఉత్తర్వులను పాటించిన వారికి మాత్రమే నష్టపరిహారం పొందే అర్హత ఉంటుందని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. నోటిఫికేషన్ తేదీ తర్వాత నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన ఏ నిర్మాణాలకు పరిహారం ఉండదు.

# బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్ళీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమీషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యవహారంలో



చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు.

# యుద్ధరీతి.. ట్రంప్ దుర్నీతి



ప్రపంచంలో ప్రస్తుతం మూడు యుద్ధాలు బీభత్సంగా సాగుతున్నాయి. ఈ యుద్ధాల వెనుక అమెరికా వ్యూహం ఉందన్న సంగతి జగమెరిగిన సత్యం. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దాడిలో ఉక్రెయిన్‌కు గత బైడెన్ ప్రభుత్వం అండదండలు అందించగా, ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ఉక్రెయిన్‌ను బెదిరించి తన దారిలోకి ట్రంప్ తెచ్చుకున్నారు. రష్యా ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణే కాదు, మళ్లీ యుద్ధం జరగకుండా సంధి కుదురుస్తానని ట్రంప్ బీరాలు పలికినా రష్యా తలొగ్గలేదు. ఫలితంగా ఆ రెండు దేశాల మధ్య పోరు సాగుతూనే ఉంది. ఇక గాజాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడుల్లో ఇజ్రాయెల్‌కు ట్రంప్ సహకరిస్తున్నారు. గాజాలో ఆకలి చావులు పెరిగిపోతున్నా బాధితులకు ఆహారం అందించే సహాయం కూడా ఇజ్రాయెల్ చేయడం లేదు. ఐక్యరాజ్య సమితి తరఫున అందించే ఆహార పదార్థాలను కూడా గాజాకు చేరనీయడం లేదు. ఈ అమానుషకాండ గురించి ట్రంప్ ఏమాత్రం ఖండించడం లేదు సరికదా హమాస్ ఉగ్రవాదుల నుంచి రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని, అందుకు ఏదైనా చేస్తుందని ట్రంప్ వత్తాసు పలుకుతున్నారు.గత ఆరు రోజులుగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ సాగిస్తున్న బీభత్స యుద్ధం వెనుక ట్రంప్ వ్యూహం కొనసాగుతోంది. ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేస్తోందన్న సాకుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. కానీ అమెరికా నిఘా సంస్థల దర్యాప్తు ప్రకారం ఇరాన్ అణ్వాయుధాల తయారీకి గత మూడేళ్లుగా దూరంగానే ఉంటోందని, అణు నిల్వలు సమృద్ధిగా ఉన్నా ఏ దేశంపై కూడా దాడులు చేయాలన్న ఆలోచనలో ఇరాన్ లేదని వెల్లడైంది. శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించే హక్కు తమకు ఉందని, అందుకు కట్టుబడి అణుశుద్ధి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఇరాన్ వాదిస్తోంది. అయినా ఇజ్రాయెల్ ఆగడం లేదు. ఇరాన్ ఏ క్షణంలో ఏ ముప్పు చేస్తుందో అన్న భయంతోనే దాడులు కొనసాగిస్తోంది. రెండు మూడు నెలలనుంచి ఇరాన్ పాలకవర్గం అణు ఒప్పందానికి రావాలని ట్రంప్ పిలుపునిస్తున్నారు. కానీ ఇరాన్ ప్రభుత్వానికి అమెరికాపై నమ్మకం కుదరడం లేదు.అయినా చర్చలు ప్రారంభమయ్యాయి. ఆరవ దఫా చర్చలు జూన్ 15 ఆదివారం ఒమన్ రాజధాని మస్కట్‌లో జరగాల్సి ఉంది. ట్రంప్ పెట్టిన షరతులకు ఇరాన్ తలవంచకపోవడంతో ట్రంప్‌కు సానుకూలమైన సమాధానం ఇరాన్ నుంచి రాలేదు. కానీ అంతకు రెండు రోజులముందే ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులు ప్రారంభం కావడం గమనార్హం. ఒకవైపు చర్చలకు ఆహ్వానిస్తూ మరోవైపు ఇజ్రాయెల్‌ను ఇరాన్‌పై ఎగదోయడంలో ట్రంప్ కపటనాటకమేమిటో సులువుగా చెప్పవచ్చు. పశ్చిమాసియాలో కల్లోలం సృష్టిస్తున్నది ఇరాన్ అని ఆరోపిస్తూ ఇజ్రాయెల్ ఆత్మరక్షణ కోసమే దాడులని వక్ర భాష్యం ట్రంప్ చెబుతున్నారు. మరి ఎలాంటి ఆధారాలు చూపించకుండా ఇరాన్‌ను ఆత్మరక్షణ లోకి నెట్టేయడం ఏం సబబు. ఇజ్రాయెల్ చర్యలన్నీ తనకు తెలుసని అంటూనే, తనకు చెప్పకుండానే నెతన్యాహు దాడులకు పాల్పడ్డాడని ట్రంప్ బుకాయిస్తున్నారు. ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లోని అణుశక్తి వనరులన్నీ ధ్వంసమయ్యాయి. తొమ్మిది మంది అగ్రశ్రేణి అణుశాస్త్రవేత్తలు, పలువురు మిలిటరీ కమాండర్లు నేలకొరిగారు. ఇజ్రాయెల్ ఇరాన్ పరస్పర దాడులు ఆపాలని సూచిస్తూ ఇరాన్ సుప్రీం లీడర్ ఖమైనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని, కానీ అంతం చేయకముందే లొంగిపోవడం మంచిదని ట్రంప్ ఏకపక్షంగా హెచ్చరించడం ఎవరికోసం. రెండు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపడానికి పెద్దరికం వహించాల్సిన ట్రంప్ ఒక దేశాన్ని హెచ్చరిస్తూ మరో దేశానికి కొమ్ముకాయడం ప్రపంచ దేశాలన్నీ ఆక్షేపిస్తున్నాయి. ఇరాన్ కూడా ఆగడం లేదు ప్రతిదాడులు భీకరంగా సాగిస్తోంది. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌కు ఇప్పటికే చిల్లులు పడడంతో ఇరాన్ ప్రయోగించే క్షిపణులు ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలకు దూసుకొస్తున్నాయి.వీటిని అడ్డుకోవడానికి ఇజ్రాయెల్ భారీగా ఖర్చు చేయవలసి వస్తోంది. గగనతల రక్షణ వ్యవస్థ నిర్వహణ కోసం ఒక్క రాత్రికి ఏకంగా 285 మిలియన్ డాలర్ల మేర (భారత కరెన్సీలో దాదాపు రూ. 2400 కోట్లు) ఖర్చు చేస్తున్నట్టు తెలుస్తోంది. అమెరికా నుంచి సాయం అందకపోతే ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థ 1012 రోజుల్లోనే క్షీణిస్తుందని తెలుస్తోంది. ఇజ్రాయెల్ ఇరాన్ దేశాల మధ్య దాడులు మంగళవారం నాటికి ఐదో రోజు చేరుకోవడంతో కెనడాలో జి7 అగ్రనాయక సమావేశం నుండి మధ్యలోనే హడావిడిగా ట్రంప్ వాషింగ్టన్‌కు ప్రయాణమయ్యారు. వెంటనే సిచువేషన్ రూమ్‌కు చేరుకుని ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్‌పై ప్రత్యక్ష దాడులకు సన్నాహాలు చేయడం ముఖ్యంగా గమనించాల్సి ఉంది.అలాగే సిచువేషన్ రూమ్ నుంచి ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహుతో గంటసేపు ఫోన్‌లో మాట్లాడడం విశేషం. ఇజ్రాయెల్‌ను, ఇరాన్‌ను చర్చల పేరుతో తన కాళ్ల వద్దకు రప్పించుకుని యుద్ధ విరమణకు ప్రయత్నించే శాంతిదూతగా ప్రచారం చేసుకోవాలన్నది ట్రంప్ ఎత్తుగడ. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగే ప్రసక్తి లేదని ట్రంప్‌కు ఖమేనీ కౌంటర్ ఇచ్చారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని చంపితే కానీ యుద్ధం సమాప్తం కాదని నెతన్యాహు బహిరంగంగా ప్రకటించారు. ట్రంప్ కూడా సద్దాం హుస్సేన్‌కు పట్టిన గతే ఖమేనీకి పడుతుందని హెచ్చరించారు.



# జలజగడం తప్పదా?

ప్రపంచంలోనే ఉద్రిక్తతలు నెలకొన్న ప్రదేశాలలో దక్షిణాసియా కూడా ఒకటిగా పేరొందుతున్నది. అందుకు ప్రధాన కారణంగా భారత్ – పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న యుద్ధ పూరిత వాతావరణం, పాకిస్తాన్ భారత్‌లో ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదం, జమ్మూ కశ్మీర్ అంశమంపై తరచూ అంతర్జాతీయ వేదికలపై పాకిస్తాన్ లేవనెత్తుతున్న అభ్యంతరాలు అని చెప్పవచ్చు. ఇక బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్, శ్రీలంక వంటి దేశాలలో నెలకొన్న అస్థిర పరిస్థితులు కూడా మరో కారణం. అయితే, తాజాగా ఈ జాబితాలో పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో సింధూ జలాలు కూడా చేరాయి. ఈ ఒప్పందం గురించి రెండు దేశాల ప్రజలలో తగు అవగాహన లోపించడం, స్థానిక రాజకీయ నాయకులు తమ జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టి ఈ ఒప్పందాన్ని చేసుకున్నారని 1960 నాటి పాలకులపై నిందలు మోపడం మినహా అందులో ఇమిడి ఉన్న సాంకేతిక, చారిత్రక అంశాలపై ఉన్నత రాజకీయ వర్గాలలో సైతం తగు రాజకీయ అవగాహన లేదని చెప్పవచ్చు. కీలక అంశం ఏమిటంటే ఈ ఒప్పందం తయారీలో రెండు దేశాలలోని రాజకీయ నాయకులు, దౌత్య అధికారులు గాని చెప్పుకోదగిన పాత్ర పోషించలేదు.ప్రపంచ బ్యాంకు (అప్పట్లో అంతర్జాతీయ అభివృద్ధి, పునర్నిర్మాణ బ్యాంకు) మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య ఏర్పడిన నీటి పంపిణీ ఒప్పందం. దీనిని ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన జలఒప్పందంగా పరిగణిస్తున్నారు. అనేక ఘర్షణలు, యుద్ధాలు, వివాదాలనుతట్టుకొని నిలబడింది. ఈ ఒప్పందంపై 1960 సెప్టెంబర్ 19న అప్పటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్‌లతో పాటు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు కూడా సంతకం చేశారు. నెహ్రూ ప్రజాస్వామికంగా ఎన్నికైన నాయకుడైతే, సైనిక తిరుగుబాటుతో ఆయూబ్ ఖాన్ అధికారంలోకి వచ్చి ఓ విధంగా నిరంకుశ పాలన జరుపుతున్నారు. ఈ ఒప్పందం కోసం సుదీర్ఘంగా భౌగోళిక అంశాలను పరిశీలన జరిపి, ఇంజినీర్లు రూపొందించారు. ఒక విధంగా అప్పట్లో పాకిస్తాన్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొని ఉంటే ఈ ఒప్పందం సాధ్యమయ్యేడిది కాదు.ఒప్పందం అమలు విషయంలో ఎన్ని సమస్యలు వస్తున్నప్పటికీ 60 ఏళ్లపాటు నిరాటంకంగా కొనసాగింది.ఒప్పందం కుదిరిన నాలుగేళ్లకే నెహ్రూ మృతి చెందగా, ఆయూబ్ ఖాన్ సుదీర్ఘకాలం పాకిస్తాన్‌లో ఆధిపత్యం వహించారు. భారతదేశం కూడా వ్యూహాత్మకంగా ఈ ఒప్పందం అమలును నిలుపుదల చేసింది గాని, రద్దు చేసుకోలేదు. అంటే, మారిన సాంకేతిక, భౌగోళిక అంశాలను దృష్టిలో ఉంచుకొని తిరిగి ఒప్పందాన్ని తగు సవరణలతో కొనసాగింపుకు సుముఖంగా ఉన్నట్లు సంకేతాలు ఇవ్వడం గమనార్హం. దౌత్యపరంగా పాకిస్తాన్‌పై ప్రయోగించిన బ్రహ్మాస్త్రం వంటిదని చెప్పవచ్చు. ఈ ఒప్పందంపై అప్పట్లోనే భారతదేశంలో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నవంబర్, 1960లో పార్లమెంట్‌లో జరిగిన చర్చలో పలువురు కాంగ్రెస్ ఎంపిలు ఒప్పందంపై ఆగ్రవేశాలు వ్యక్తం చేశారు.ఈ ఒప్పందం నదీ జలాలను పంచుకోవడం గురించి కాదని, నదులను పంచుకోవడం అని గుర్తించాలి. ఒప్పందం కోసం అత్యంత జటిలమైన సంప్రదింపులు సుదీర్ఘకాలం సాగాయి. 1996లో బంగ్లాదేశ్‌తో కుదుర్చుకున్న గంగా జలాల ఒప్పందం అందుకు భిన్నమైనది. అది కేవలం నదీజలాల పంపిణీకి సంబంధించింది. రెండు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో అమీనాపూర్, బీరంగూడ ఏరియా లో ప్రైవేట్ విద్యాసంస్థలను సందర్శించడం జరిగిగింది



**అమీనాపూర్:** బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో అమీనాపూర్, బీరంగూడ ఏరియా లో ప్రైవేట్ విద్యా సంస్థలను సందర్శించడం జరిగిగింది, దానిలో భాగంగా కృష్ణవేణి మరియు మాస్టర్మైండ్ లాంటి ఎన్నో ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్లే గ్రౌండ్స్, ఫైర్ స్టేషన్ అనుమతులు లేకుండా పాఠశాలలు నడిపిస్తున్న వారిపై deo గారు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము, దీని లో బిసి యువజన సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాయికోటి రాజు, విద్యార్థి సంఘం జనరల్ సెక్రటరీ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## రసాయన శాస్త్రంలో జ్యోత్స్న మెండాకు పీహెచ్ డీ



**పటాన్ చెరు :**హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని జ్యోత్స్న మెండా డాక్టరేట్ కు అర్హత సాధించారు. యూపీఎల్సీలో డిజైన్ విధానం ద్వారా నాణ్యత యొక్క వినియోగం, ఎంచుకున్న మోతాదు రూపాలు, వాటి స్థిరత్వం కోసం విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఫణి రాజా గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ జ్యోత్స్న చేసిన ఆదర్శప్రాయమైన పరిశోధన విశ్లేషణాత్మక (అనలిటికల్) రసాయన శాస్త్ర రంగానికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ అధ్యయనంలో ఆమె రెమోగ్లిఫ్లోజిన్, టెనెలిగ్లిప్టిన్, ఓలాన్జాపైన్, సమిడోర్ఫాన్, రిటోనావిర్, దారుసవిర్ తో సహా వివిధ ఔషధ సమ్మేళనాల అంచనా కోసం RP-UPLC విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడం, ధృవీకరించడంపై దృష్టి సారించినట్టు తెలిపారు. అంతర్జాతీయ హార్మోనైజేషన్ కౌన్సిల్ (సీపీహెచ్) మార్గదర్శకాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ఈ పద్ధతులు, తక్కువ రన్ టైములు, తక్కువ ఫ్లో రేట్లను ఉపయోగించుకుంటూ అధిక ఖచ్చితత్వం, ఖచ్చితత్వం, సున్నితత్వం, దృఢత్వాన్ని ప్రదర్శించాయన్నారు. ఈ పరిశోధన నాణ్యత ద్వారా డిజైన్ సూత్రాలను, ప్రయోగాల రూపకల్పన (%ఔశీఱ%) సూత్రాలను సమర్థవంతంగా వర్తింపజేసి, పద్ధతి విశ్వసనీయతను నిర్ధారించడానికి, ముఖ్యంగా ఔషధ విశ్లేషణ, స్థిరత్వ అధ్యయనాలకు ప్రయోజనం చేకూరుస్తుందని వివరించారు. డాక్టర్ జ్యోత్స్న సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు. గీతం అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహిస్తూ, స్కాలర్ల విద్యా నైపుణ్యాలను పెంపొందిస్తోందని తెలిపారు.

## వికసిత భారత్ అమృతకాల సంకల్ప సభ

**-మోడీ 11 ఏళ్ల సుపరిపాలనకు గుర్తుగా యార్లగడ్డ పంచాయతీ యార్లగడ్డ గ్రామం లో కార్యక్రమం.**



**అల్లూరి జిల్లా వై రామవరం మండలం:** యార్లగడ్డ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల సుదీర్ఘ పరిపాలనను పురస్కరించుకొని గురువారం "వికసిత భారత్ అమృతకాల సంకల్ప సభ" యార్లగడ్డ గ్రామంలో రామాలయం వద్ద యార్లగడ్డ గ్రామస్తులతో నిర్వహించడం జరిగింది. బీజేపీ మండలాధ్యక్షుడు కడబాల అది విష్ణు అధ్యక్షత వహించారు ఈ ఈ కార్యక్రమానికి అతిథిగా బీజేపీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారామన్న దొర( ఢిల్లీ బాబు ) మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత పదకొండేళ్లలో గిరిజన ప్రజల అభివృద్ధికి అనేక పథకాలు తీసుకొచ్చిందని, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా లక్షలాది మంది గిరిజనులకు ఉచిత బియ్యం, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా %లాఖ+% తెగలకు ఇళ్ల నిర్మాణం, సురక్ష బీమా యోజన ద్వారా భద్రతా బీమా, దేశ వ్యాప్తంగా వందలాది స్కీముల అమలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పథకాలు జాతిని 2047 నాటికి ప్రపంచంలో అగ్రస్థానానికి చేర్చే దిశగా నడుస్తున్నాయని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం చేస్తున్న శ్రమను ప్రజలు గుర్తించాలి. ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి," అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు పల్లాల వెంకటరమణారెడ్డి, సర్పంచ్ పల్లాల పద్మావతి, వార్డ్ మెంబర్ పల్లాల మంగాదేవి, పల్లాల విశ్వ రెడ్డి బీజేపీ నాయకులు సారపు వీర ప్రతాప్ దొర, సొల్ల విశ్వ రెడ్డి, పల్లాల పండు రెడ్డి కడబాల వెంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సంతేకుల్లూరు గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి సిపిఎం డిమాండ్



**ఆదోని:** గత నెల రోజులుగా త్రాగునీరు లేక రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎస్ ఎస్ ట్యాంక్ నుండి లేదా బలాదూర్ లోని వంకలు వాగుల్లో నుండి నీళ్లు తెచ్చుకొని త్రాగాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని కావున ప్రభుత్వం తక్షణమే సంతే కుళ్లూరు గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానిక సచివాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మాట్లాడుతూ గత పది రోజుల క్రితమే గ్రామస్తులతో కలిసి కెవిపిఎస్ సంఘం త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసినప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కావున తక్షణమే సంతకులూరు గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.డిమాండ్స్

1) గ్రామంలో తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా నీరు సపోర్ట్ చేయాలి.
2) సంతేకుళ్లూరు ఎస్ ఎస్ ట్యాంక్ నుండి గ్రామానికి సరైన పైప్ లైన్ వేయాలి
3) చిన్న హరివాణం ఎస్ఎస్ ట్యాంక్ నుండి సంతేకుళ్లూరు గ్రామానికి కొత్త పైపులైన్ వేయాలి.

కావున క్షణమే ఈ మూడు డిమాండ్స్ ను పరిష్కరించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తిక్కప్ప పరమేష్ రామప్ప, నర్సప్ప, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# శరణార్థుల హక్కుల పట్ల సంఘీభావం తెలుపలేమా !

**(20 జూన్ "ప్రపంచ శరణార్థి దినం" సందర్భంగా)**

యుద్ధాలు, సంక్షోభాలు, హింసలు, పీడించడం, వాతావరణ ప్రతికూల మార్పులు, జాతి వివక్షలు, మత విద్వేషాలు, జాతీయత, కొన్ని సామాజిక లేదా రాజకీయ సంఘాల్లో సభ్యత్వాల కారణంగా ప్రాణ భయంతో మరో దేశానికి వెళ్లి శరణు కోరి ప్రాణాలు కాపాడుకునే ప్రత్యేక వ్యక్తులు లేదా సమూహాలను శరణార్థులుగా నిర్వచిస్తాం. నేరుగా మరో దేశంలో శరణార్థులుగా చేరే వారు, ఆశ్రమం పొందే వారు, అంతర్గతంగా స్థానభ్రంశం పొందిన వారు, ఏ దేశానికి చెందని వారు, అనేక ఏళ్ల తర్వాత తిరిగి తమ దేశానికి చేరి వారందరూ శరణార్థుల జాబితాలో వస్తారు.శరణార్థులు, వారి పిల్లలు పడుతున్న అమానవీయ వేదనలను గుర్తించి ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 20 జూన్ రోజున "ప్రపంచ శరణార్థి దినం (వరల్డ్ రెఫ్యూజీ డే)"ను 2001 నుంచి పాటించడం జరుగుతోంది. మరో దేశం నుంచి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వచ్చిన శరణార్థులు కూడా సాధారణ మానవులే అని, వారికి కూడా కనీస మానవ హక్కులు వర్తిస్తాయని, వారితో ధైర్యాన్ని నింపడం, వారి పిల్లలకు విద్య వసతులు విస్తరించాలని, ఆకలి చావుల కోరల్లో చిక్కకుండా చూసుకోవాలని ప్రపంచ దేశాలకు అవగాహన పరచడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 ప్రపంచ శరణార్థి దినం ఇతివృత్తంగా "శరణార్థులకు సంఘీభావం ఉందాం" అనే అంశాన్ని నిర్ణయించారు. 2025 శరణార్థి వారం ఇతివృత్తంగా "సూపర్ పవర్‌గా పౌర సమాజం" అనే అంశాన్ని తీసుకున్నారు. శరణార్థులను కూడా సాధారణ పౌరులుగా చూడాలని, శత్రువులుగా భావించ వద్దని ఐరాస సూచిస్తున్నది. శరణార్థుల పట్ల సహానుభూతి చూపడం, కనీస మానవ హక్కులను కల్పించడం, వారికి సంఘీభావంగా ప్రచారాలు నిర్వహించడం, వారి జీవిత కథలను వినడం, వారి అనుభవాలను అర్థం చేసుకోవడం, వారి పట్ల రాజకీయ ఏకీకరణ జరగడం, వారి అభ్యున్నతికి నిధులు కేటాయించడం, వారి మనోభావాలను అర్థం చేసుకోవడం లాంటివి నిత్యం కొనసాగాలి.

**భారత్‌లో శరణార్థుల సమస్యలు:**

భారత్‌లోకి శ్రీలంక, మియాన్మార్, అఫ్ఘానిస్థాన్, చిబెట్, బంగ్లాదేశ్ లాంటి ఇరుగు పొరుగు దేశాల నుంచి వేల మంది శరణార్థులు భారత భూభాగంలోకి శరణార్థులుగా చేరడం కొనసాగుతున్నది. శ్రీలంకన్ తమిళులు, రెహింగ్యాలు, టిబెటన్లు, చక్మా-హజోంగ్‌లు, జూయిష్ వర్గాలు అధిక సంఖ్యలో భారత్‌కు రావడం, శరణార్థులుగా జీవితాలను కొనసాగించుకోవడం జరుగుతూ కొన్ని సార్లు మన దేశంలో శాంతి భద్రతల సమస్యల కు కూడా కారణం అవుతున్నారని కూడా భావించడంతో జరుగుతోంది. 2022 వివరాల ప్రకారం భారత్‌లో 46,000 మంది, అందులో 22,509 మంది రొహింగ్యాలు కూడా శరణార్థులు నమోదు అయినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. భారత్‌లో చేరిన శరణార్థులు అధిక శాతం పట్టణ ప్రాంతాల్లో స్థిరపడి అసంఘటిత పనుల్లో నిమగ్నం అవుతున్నారు. శరణార్థి కుటుంబాలకు చెందిన పిల్లలు 7 శాతం మాత్రమే విద్య కొనసాగిస్తున్నారని, 87 శాతం శరణార్థులు అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లోనే జీవిస్తున్నారని తెలుసుకోవాలి.

ప్రపంచ శరణార్థి దినం వేదికగా నిజమైన శరణార్థులను గుర్తించి వారికి కనీస వసతులను కల్పించడం, దురుద్దేశంతో భారత్‌లోకి చేరిన శరణార్థులను ఏరిపారేయడం నిరంతరం జరగాలి. నిస్సహాయ స్థితుల్లో శరణార్థులుగా చేరిన వారి కుటుంబాలకు కనీస అవసరాలు తీర్చడం, సహానుభూతితో వారికి గొడుగు పట్టడం, వారి పిల్లలకు చదువుకునే అవకాశాలు కల్పించడం, మానవీయ కోణంలో అక్కున చేర్చుకోవడం, వారికి వైద్య ఆరోగ్య వసతులు కల్పించం, వారిని మానవులుగా గౌరవించడం, సమానత్వ భావనలను ఆచరించడం, కనీస సహకారాలను అందించడం కొనసాగాలి. ఊహించని సందర్భాల్లో పరాయి దేశంలోకి చేరిన శరణార్థులకు మానవ హక్కుల గొడుగు పడదాం, వారి శ్రేయస్సుకు పాటు పడదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# అర్హులైన వారందరు ఆయుష్మాన్ భారత్ కార్డులను తీసుకోవాలి....

**బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి.**

భారత ప్రధాని నరేంద్ర మోదీ నేత్రుత్వం లోని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను తీసుకోవాలని అర్హులైన వారందరూ తీసుకోవాలని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు .తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో రామక్రిష్ణకాలనీ లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల నమోదు ప్రక్రియ కొనసాగుతుంది.ఈ సందర్భంగా గురువారం గ్రామస్తులు కొందరు కార్డులను పొందారు. మండలంలోని ప్రతీ గ్రామంలో వైద్య,ఆరోగ్య సిబ్బంది ఫోన్ ల ద్వారా అర్హులైన వారి వివరాలను నమోదు చేస్తున్నారని కావున వ్యక్తిగతంగా వెళ్లి, ఆధార్ కార్డు లను తీసుకెళ్లి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు లను తీసుకోవాలని జగదీశ్వరాచారి కోరారు.కార్డుల ద్వారా వ్యక్తుల యొక్క ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేయడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్య విషయాల్లో మెరుగైన చికిత్స కు తోడ్పాటుతో పాటుగా, పలు రకాల ప్రయోజనాలుంటాయాని హెల్త్ అసిస్టెంట్ ఏ సంపత్ తెలిపారు. ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్తలు, అలువాల స్వరూప, మమత, గ్రామస్తులు సిరికొండ వెంకట్ రావు, అనగోన శ్రీనివాస్, తుర్పాటి అజయ్, రేగూరి సుగుణాకర్, ఇనుకొండ నరేష్, పండుగ శ్రీనివాస్, వీరేశం తదితరులు కార్డులను పొందినవారిలో ఉన్నారు.



# అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు న్యాయం చేయాలి

**- సిపిఎం పార్టీ పటాన్ చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు**





**పటాన్ చెరు :** వశిష్ట శ్రీ చైతన్య స్కూల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు న్యాయం చేయాలని సిపిఎం పార్టీ పటాన్ చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలోగల వశిష్ట శ్రీ చైతన్య స్కూల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు న్యాయం చేయాలని వశిష్ట శ్రీ చైతన్య యాజమాన్యంతో అవినీతికి పాల్పడుతున్న ఎంఈఓ పైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. వశిష్ట శ్రీ చైతన్య స్కూల్ వద్ద పిల్లల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చర్చలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ... 2025-2026 సంవత్సరానికి గాను రుద్రారం గ్రామంలో కొత్తగా ప్రారంభమవుతున్న వశిష్ట శ్రీ చైతన్య స్కూల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్లు వశిష్ట శ్రీ చైతన్య యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా ఆన్ లైన్లో అడ్మిషన్లను ప్రారంభం చేసిందనీ అన్నారు. వశిష్ట శ్రీ చైతన్య గతంలో కొల్లూరు ప్రాంతంలో తరగతులను కొనసాగించిందని, అక్కడి నుండి రుద్రారం గ్రామంలో స్కూలు ఏర్పాటుకు ట్రాన్స్ఫర్ ఏర్పాట్లు చేసుకుందన్నారు. కానీ ఎలాంటి ట్రాన్స్ఫర్ ఆర్డర్లు గానీ, కొత్తగా స్కూలు ఏర్పాటు చేయుటకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని అన్నారు. గత సంవత్సరం చదువుకున్న విద్యార్థులు 400 మంది ఉంటే ప్రస్తుతం అదనంగా కొత్త అడ్మిషన్లు 200 మందికిపైగా అడ్మిషన్లు పొందినారని మొత్తం కలుపుకుంటే 650 మందితో స్కూలు నడుస్తుందని అన్నారు. ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అడ్మిషన్ కోసం 10,500 రూపాయలు, హాస్టల్లో ఉండి పదవ తరగతి చదువుకోవడం కోసం 1,60,000 ఒక్కొక్క స్టూడెంట్ వద్ద డబ్బులు భారీగా వసూలు చేస్తున్నదని ఆరోపించారు . గత వారం రోజులుగా అనుమతి లేకుండా కొనసాగుతున్న వశిష్ట శ్రీ చైతన్య స్కూలు వద్దకు వచ్చిన ఎంఈఓ స్కూలు ప్రిన్సిపల్ పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా, సాయంత్రం వరకు పటాన్ చెరు పోలీస్ స్టేషన్లో ఉండి ఎందుకు కేసు పెట్టలేదని ఎంఈఓ ను ప్రశ్నించారు. వశిష్ట శ్రీ చైతన్య యాజమాన్యంతో ఎంఈఓ కుమ్మకు అయ్యారని మండిపడ్డారు. గుర్తింపు లేని స్కూలులో పిల్లలు ఏ విధంగా విద్యను అభ్యసిస్తారని ప్రశ్నించారు. ఏడవ, పదవ తరగతి విద్యార్థులకు బోర్డ్ ఎగ్జాం ఏ స్కూలు పైన ఎగ్జామ్స్ రాయిస్తారని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల జీవితాలతో చెలగంట మాడుతున్న వశిష్ట స్కూల్ యాజమాన్యం, మండల ఎంఈఓ పైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో సిపిఎం పార్టీ తరఫున స్కూలు వద్ద, జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

# జూలై 9న దేశ వ్యాప్త సమ్మె

**- గ్రామీణ బందును జయప్రదం చేయండి**
**- కార్మిక, కర్షకులను మరిచిన మోడీ**
**- సీఐటీయూ రాష్ట్రకమిటీ సభ్యులు కే.రాజయ్య**



**పటాన్ చెరు** :జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంధును జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య అన్నారు. గురువారం పటాన్ చెరు మండలం రుద్రారం శివారులో గల తోషిబా పరిశ్రమలో జూలై 9న జరపతల పెట్టిన దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకొని జరిగిన సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ... కార్మిక ఉద్యోగ వివిధ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యోగులు కార్మికుల సమ్మె చేస్తున్నారని, రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ బంద్ కు పిలుపునిచ్చాయని, కార్మికులు, రైతులు, కూలీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. దేశంలో ఏ ఒక్కరి సమస్యలు కూడా మోడీ ప్రభుత్వం పరిష్కరించడం లేదని, మోడీ ప్రభుత్వం పచ్చి కార్మిక వ్యతిరేకి అని విమర్శించారు. మోడీ విధానాలపై కార్మికులు తిరగబడాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లకు రద్దు కోసం పోరాడాలని అన్నారు. వీటిని వెంటనే రద్దు చేయాలని తెలిపారు. శ్రామికుల శ్రమను దోచుకునేందుకు వీలుగా ప్రధానమంత్రి మోడీ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్నారని, లేబర్ కోడ్ లో అమల్లోకి వస్తే 95% మంది కార్మిక వర్గం వెట్టి చాకిరిలోకి నెట్టబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ లేబర్ కోడ్స్ లో పొందుపరిచారని ఆరోపించారు. కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ వంటి సదుపాయాలు అందని ద్రాక్షగా మారుతాయి అన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం అంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# జూన్ 21న పటాన్ చెరులో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- మైత్రి మైదానంలో భారీ ఏర్పాట్లు**
**- భారీ సంఖ్యలో హాజరుకానున్న విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు, అధికారులు**





**పటాన్ చెరు** :అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21వ తేదీ శనివారం ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో భారీ స్థాయిలో యోగా దినోత్సవం వేడుకలు ఏర్పాటు చేస్తున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, యోగ నిర్వహణ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మైత్రి మైదానంలో యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరి కి తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ అనే పదం పరమాత్మతో మనస్సు యొక్క అనుసంధానం ఫలితంగా పరిపూర్ణమైన సమస్థితిని లేదా మానసిక సమతుల్యతను సూచిస్తుందని తెలిపారు. యోగ దినోత్సవం లో ప్రతి ఒక్కరి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సీఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పుస్తకాల పంపిణీ



**అల్లూరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం, నాయుడు పాకల గ్రామంలో, గవర్నమెంట్ ప్రైమరీ, పాఠశాల నందు గురువారం 10 గంటలకు పిల్లలకు, తల్లిదండ్రుల, గ్రామస్తుల ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ జరిగినది.

# సికిల్ సెల్ ఎనీమియో ర్యాలీ



**అల్లూరి :** అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సికిల్ సెల్ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పుట్టిన పిల్లవాడు దగ్గర నుండి 45 సంవత్సరాలు వరకు వచ్చే ఈ వ్యాధి గురించి, ఈ వ్యాధి వచ్చినవారు మంచి పోషక ఆహారం తీసుకోవాలని ప్రజలకు అవగాహన ఇస్తూ గురువారం 9 గంటలకు ఎల్లవరం పీహెచ్సీ లో ర్యాలీ జరిగినది. ఈ ర్యాలీలో, ప్రాథమిక వైద్యాధికారి, హెల్త్ సూపర్వైజర్స్, ఆశ వర్కర్స్, ఎమ్మెస్ డబ్ల్యూ లు, మొదలగు పి హెచ్ సి,సిబ్బంది పాల్గొన్నారు.

# 70 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు



**అల్లూరిజిల్లా :** .రాజ వొమ్మంగి మండలంలో, లో దొడ్డి ఆశ్రమ పాఠశాలలో 1-10 తరగతి వరకు 70 మంది గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. మరో 17 మంది అడ్మిషన్స్ కోసం చూస్తున్నారు. కాగా ఇక్కడ HM, వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పాఠశాలలో ఇద్దరు టీచర్స్ మాత్రమే ఉన్నారు. మారుమూల ప్రాంతం కావడంతో ఈ పాఠశాలను, విద్యాశాఖ పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

# చెన్నంపల్లి గ్రామంలో ఘనంగా ఫాదర్ ఫెర్రర్ వర్ధన్ వర్ధంతి



**అనంతపురం** :బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి చెన్నంపల్లి గ్రామం నందు సంఘం బడి దగ్గర ఆర్డిటి ఫాదర్ ఫెర్రర్ వర్ధంతిని గ్రామంలో ఉండే కమిటీ మెంబర్స్ మరియు సంఘం లీడర్స్ గ్రామంలో ఉన్న యూత్ పాల్గొని వర్ధంతిని చాలా ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో సేవా ఆర్డిటినినాదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు ఏ శ్రీరాములు బి కుల్లాయప్ప జి నాగమ్మ జి కుల్లాయమ్మ ఏ శివ శంకర్ ఆర్ నారాయణస్వామి ఓ ఆదినారాయణ ఎం రామకృష్ణ ఏ మహేంద్ర బి కుల్లాయప్ప బీ శివయ్య బి దివాకరు బి మనోహర్ బి రాజు బి జి శివయ్యశివమూర్తి బి సత్తి ఎం నల్లమ్మ ఓబులమ్మ ఏం పెద్ద నారాయణస్వామి బి పుల్లమ్మ ఎం కోనేశ్వరమ్మ బి నారాయణ నాగేంద్ర ఏం రామాంజనేయులు వి రామాంజనేయులు ఆ రాజు ఏ సాయి ప్రసాద్

# దళితులకు దళిత మహిళలకు రక్షణ కల్పించండి పీఎం రామాంజనేయులు



**అనంతపురం :** అనంతపురం జిల్లా కేంద్రంలోని కెనరా బ్యాంక్ కార్యాలయంలో నూతనంగా వచ్చినటువంటి. లీడ్ బ్యాంకు మేనేజర్ ఎల్ డి ఎం నరేష్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు పీఎం రామాంజనేయులు అనంతరం కలెక్టర్ తో మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీలకు బీసీ మైనార్టీలకు అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి. సంక్షేమ పథకాలు అందించేలా అలాగే పి ఎం ఈ జి పి స్టాండప్ ఇండియా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న. రుణాలను ప్రతి ఒక్కరికి అందేలా ఎల్ డి ఎం సకరించాలని. విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర యువసేన అధ్యక్షులు. మహానంది మల్లికార్జున. రాష్ట్ర కార్యదర్శి వి .రవిబాబు. అనంతపురం జిల్లా ఇన్చార్జ్. రాజా. తదితరులు పాల్గొన్నారు

# సచివాలయంలో పనిచేస్తున్న గ్రేడ్-3 ఏ, ఎన్,ఎం లు ప్రమోషన్



**అల్లూరిజిల్లా :**
అడ్డతీగల మండలంలో ఉన్న సచివాలయాల్లో పని చేసే ఏఎన్ఎం,లు, గ్రేడ్-3 నుండి గ్రేడ్ -2 సబ్ సెంటర్లకు ప్రమోషన్ పొందినారు. వారిలో, 1, నేరం పుష్పకుమారి ఎల్లవరం సచివాలయం నుండి పాపంపేట సబ్ సెంటర్ 2, గుండారపు తులసి అడ్డతీగల సచివాలయం నుండి భీమవరం సబ్ సెంటర్. 3. చిన్నెల నాగమణి తుంగమడుగు తుంగమడుగులు సచివాలయం నుండి దుప్పులపాలెం సబ్ సెంటర్, ఈ ముగ్గురు ఏఎన్ఎంలు, గ్రేడ్-3 నుండి గ్రేడ్-2 సెంటర్ లకు ప్రమోషన్ పొందియున్నారు.

# పటాన్ చెరు రైతులకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయండి

**- మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**
**- ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం**



**పటాన్ చెరు** :వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్ చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో, పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ఫోన్ చేసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రాపురం, అమీన్ పూర్, పటాన్ చెర, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని, వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్ చెరు రైతాంగానికి ఎమ్మెల్యే జీఎంఆర్ హామీ ఇచ్చారు.

# ఫాదర్ ఫెర్రర్ ఆశయాలను కొనసాగిస్తాం : చంద్రాచెర్ల హరి





**అనంతపురం** నేడు ఫాదర్ ఫెర్రర్ 15 వర్ధంతి సందర్భంగా బహుజన యువసేన ఆధ్వర్యంలో మహనీయునికి ఘన నివాళి అర్పిస్తూ ఎఫ్ సి ఆర్ ఏ ను వెంటనే రెన్యువల్ చేయాలికరువు నేలకు ఆపన్నహస్తం అందించిన మహనీయుడు
పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఆపద్బాంధవుడు ఈ సందర్భంగా చంద్ర చర్ల హరి గారు మాట్లాడుతూ ఆయన ఎక్కడో ఉన్న స్పెయిన్లో పుట్టి,చిన్నప్పటి నుంచే పేదలకు సేవ చేయాలనే తపన తో ఎన్నో కష్టాలకు నష్టాలకు ఓర్చుకుని బడుగు బలహీన వర్గాల కోసం, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కోసం, నేడువిద్య,వైద్యం,ఉపాధి,కళారంగం,వ్యవసాయ రంగం,గృహ నిర్మాణాలు, క్రీడారంగం,ప్రజాలను చైతన్యపరిచే సాంస్కృతిక కార్యక్రమాలు,పేదలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పనిని సేవా దృక్పథంతో,నిజాయితీతో నిబద్ధతతో,క్రమశిక్షణతో,నిర్వహించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) గురించి జిల్లాలో తెలియనివారు ఉండరు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్నూలు, నంద్యాల,ప్రకాశం, గుంటూరు, తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఈ సంస్థ సేవలందిస్తోంది. సేవ చేయడానికి అత్యంత పేదరిక ప్రాంతం కోసం అన్వేషించి మన మన ఉమ్మడి అనంతపురం జిల్లా జిల్లాను ఎంచుకుని మరో ఆలోచన లేకుండా ఇక్కడికొచ్చేశారు. అందులోనూ అనంతపురం జిల్లా వెనుకబాటుతనం, కరువు ఆయన్ను కదిలించాయి.దీంతో జిల్లాలోనే స్థిరపడిపోయి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. పేదల పాలిట ఆశాజ్యోతి అయ్యారు. అనంత ప్రజల హృదయాల్లో ఫాదర్ గా స్థిరపడిపోయారు. ఆయనే రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు (ఆర్డీటీ) వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని నేడు ఆయన 15వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నివాళులర్పించి ఆయన యొక్క సేవలను ఆయన ఆశయాలను ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరణ కోసం రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క నిరుపేద బిడ్డ ఆర్డిటికీ అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ సురేష్ రైతు సంఘం నాయకుల కృష్ణ వాల్మీకి సంఘం సాంబ, డేవిడ్ రాజు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నార్పల మండల కేంద్రంలో తాసిల్దార్ ను నియమించండి సిపిఐ డిమాండ్



**అనంతపురం :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నార్పల మండలి సమితి ఆధ్వర్యంలో నార్పల మండలానికి తాసిల్దార్ లేనందున స్కూల్ పిల్లలకు ఇక్కట్లు తాసిల్దారుని ఏర్పాటు చేయాలనిమండల కార్యదర్శి సాకే.గంగాధర మాట్లాడు తూ! నార్పల మండలంలో తాసిల్దార్ ని ప్రభుత్వం నియమించకపోవడం దారుణం. మండల వ్యాప్తంగా స్కూల్ పిల్లలును స్కూల్ లలో చేర్పించడానికి పిల్లల తల్లిదండ్రులు వారి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. కానీ పిల్లలును స్కూల్ లలో జాయిన్ చేయాలంటే క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు కావాలని సంబంధిత స్కూల్ ల ప్రిన్సిపాల్ హెడ్మాస్టర్లు తల్లిదండ్రులకు చెప్పడంతో స్కూల్ పిల్లలు వారి తల్లిదండ్రులు సచివాలయాల చుట్టూ. తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కానీ నార్పల మండలంలో తాసిల్దార్ లేనందున స్కూల్ పిల్లలు వారి తల్లిదండ్రులు ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం తాసిల్దారు ఎప్పుడు వస్తారని ఎదురుచూస్తున్నారు. కావున ప్రభుత్వ అధికారులు వెంటనే నార్పల మండలానికి తాసిల్దారు నియమించి స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

# కూడేరు మండలం రామచంద్రాపురంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన కమిటీలు





**అనంతపురం :** ఎమ్మార్పీఎస్.ఎం ఎస్ పి అనంతపురం జిల్లా ఇన్చార్జి.ముమ్మిడి.వరపు చిన్న సుబ్బారావు మాదిగ అనంతపురం జిల్లా కూడేరు మండల పర్యటనలో భాగంగాపద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు మరియు సూచన మేరకు అనంతపురం జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి బలోపేతానికి నూతన గ్రామ మండల నియోజకవర్గ కమిటీలు నిర్మాణం (చేస్తూ జూలై 7న జరిగే 31 వ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా ప్రతి గ్రామంలోనూ చైతన్యం చేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలోకి చదువుకున్న విద్యావంతులను తీసుకురావాలని పిలుపునివ్వడం జరిగింది.మండల ఎమ్మార్పీఎస్. కమిటీ గౌరవ అధ్యక్షులుటి రాముమాదిగ అధ్యక్షులుబి. మురళీకృష్ణ మాదిగఉపాధ్యక్షులుబి నారాయణస్వామి మాదిగ ప్రధాన కార్యదర్శికే పెద్దన్న మాదిగకార్యదర్శిటి ఓబులేసు మాదిగ కార్యవర్గ సభ్యులురూపేష్ఎంఏంనాగుఎంపుల్లన్నలనుఎన్నుకోవడంజరిగింది ఈకార్యక్రమంలో కూడేరు మండలం ఇన్చార్జిఎం పి పుల్లయ్య మాదిగమహాజన సోషలిస్ట్ పార్టీజిల్లాప్రధాన కార్యదర్శి కార్యదర్శి సూర్యనారాయణ మాదిగ కూడేరు మండలం ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులుజిల్లా కార్యదర్శి లక్ష్మన్న మాదిగ లక్ష్మీనారాయణ మాదిగ లింగన్న మాదిగ,మరుట్లపల్లి రామాంజి మాదిగ ముద్దులాపురం ఆంజనేయులు మాదిగ,అజయ్ మాదిగ, నాగరాజు మాదిగఅంతరగంగా ఎన్నోబులేసుకలగళ్లగ్రామం కిరణ్,నరసింహులు,చదువుకున్న విద్యావంతులు యువకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దళిత సర్పంచు ని అవమానించిన బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి పైన తెలుగుదేశం నాయకురాలు గుడిసె కృష్ణమ్మ పైన తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ డిమాండ్




**ఆదోని :** ఆదోని మండలం దానాపురంలో దళిత సర్పంచును అవమానించిన ఎమ్మెల్యే పార్థసారథి, తెలుగుదేశం నాయకులు గుడిసె కృష్ణమ్మ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు. ఎస్ తిమ్మన్న. చిన్నప్పలు, డిమాండ్ చేశారు.ఆదోని మండలం పరిధిలోని డనాపురం గ్రామంలో 16.06.25న సోమవారం సాయంత్రం కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనకు సంబరాలు జరుపుకుంటూ.. వీధుల్లో తిరుగుతూ నడి వీధిలో గుడి దగ్గర జరిగిన సభలో దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ ను అవమానించడం బాధాకరమన్నారు. ఆ సభ దగ్గర ఎమ్మెల్యే పార్థసారథి సభను ప్రారంభించి మాట్లాడే మధ్యలో గ్రామ సర్పంచ్ ను పిలవడమనేదే అవమానించడం అన్నారు. వేదికపైనే సర్పంచ్ కుల ప్రస్తావన చేస్తూ.. ఎస్సీ కాబట్టి వేదికపైకి రాడు అని టిడిపి పార్టీ రాష్ట్ర నాయకులు గుడిసె కృష్ణమ్మ చెప్పడం, దానికి ఎలాంటి రియాక్షన్ లేకుండానే ఎమ్మెల్యే మిన్నకుండటం వివక్షను ప్రోత్సహించడం తప్ప వేరే కాదన్నారు. దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ వేదిక దగ్గరికి వచ్చినా పైకి పిలవకుండా కిందే నిలబెట్టి మాట్లాడడం అంటరానితనాన్ని అక్షరాల పాటించిన దానికి సంకేతం అన్నారు. సంవత్సర పాలనలో ఏం సాధించారో తెలియదు కానీ, రాజ్యాంగ హక్కులను గౌరవించి, సాటి మనిషిని మనిషిగా చూడటాన్ని నేర్చుకోవాలని హితువుపలికారు. ఆదోని ఎమ్మెల్యే రోజువారీగా గట్టిగా మాట్లాడే వట్టి మాటలను కట్టిపెట్టి, ఆదోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంటరానితనాన్ని అంతమొందించాలన్నారు. ఈ సమావేశంలో చర్మ కళాకారుల సంఘం జిల్లా నాయకులు. లిసుమల అంతోని. కెవిపిఎస్ మండల కార్యవర్గ సభ్యులు రాజా రమేష్. ఉపాధ్యక్షులు. సుమాల రాజు.ఎన్ గుంటప్ప. ఎస్ రాముడు. మనోహర్. ఎం రంగన్న.తదితరులు పాల్గొన్నారు

# మస్కట్‌లో చిక్కుకుపోయిన మహిళను సురక్షితంగా చేర్చిన నంద్యాల జిల్లా పోలీసులు

**ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ గారు**



**నంద్యాల :** కొద్ది రోజుల క్రితం, నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా,IPS గారికి మస్కట్‌లో ఉన్న చాగలమర్రి గ్రామానికి చెందిన హుస్సైనమ్మ అనే మహిళ ఒక సెల్ఫీ వీడియోను పంపింది. ఆ వీడియోలో ఆమె తీవ్రమైన మన స్తాపంతో తాను ఇక బతకలేనని, తనను కాపాడాలని వేడు కున్నారు.ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యతతో పరిగణించిన జిల్లా ఎస్పీ గారు వెంటనే ఆళ్లగడ్డ పోలీసులను అప్రమత్తం చేసి, ఆమెకు సంబంధించిన వివరాలు సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆళ్లగడ్డ పోలీసులు చేపట్టిన విచారణలో, హుస్సైనమ్మ భర్త 2024లో మరణించడంతో కుటుంబ ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఆమె మస్కట్ వెళ్లినట్టు తెలిసింది.మొదట ఆమె ఓ ఇంట్లో మేడిగా పనిచేశారు. అయితే ఆ ఇంట్లో వంట చేస్తుండగా ఆమె నైటీకి నిప్పంటింది. ఈ ఘటనలో ఆమె కడుపు భాగానికి గాయమవడంతో తాను పనిచేయలేక పోయారు.పనికి వెళ్లలేని స్థితిలో, యజమాని ఆమెను తొలగించారు. అనంతరం ఆమె ఉద్యోగం కోసం అనేక ప్రయత్నాలు చేసినా శరీరానికి బాధ ఉండటంతో ఎక్కడా ఉద్యోగం లభించలేదు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఓదెల మండలంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

**ఓదెల: జూన్ 19 :**



పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరులో కాంగ్రెస్ అగ్ర నాయకులు , భావి భారతానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా సీట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యన్ని కాలరస్తున్న నియంత ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తున్న పోరాట యోధుడు, ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు భావి భారతదేశానికి కాబోయే ప్రధాని అని దేశ భవిష్యత్తు కోసమే నిరంతరం తపిస్తూ భారత్ జోడయాత్ర ద్వారా దేశమంతా పాదయాత్ర చేసి ప్రజలను చైతన్య పరిచి వారి సమస్యలను పార్లమెంట్లో వినిపించే వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంచం మల్లయ్య,గాజుల శివశంకర్, కర్రే నారాయణ రెడ్డి, కొలిపాక వెంకట్, అటెపల్లి మధు పటేల్, కొనడపాల్కలా శివరాం, తుమ్మల అరవింద్, గోగు శ్రీనివాస్, మకోటి ఓదెలు, మూలశాల కొమురయ్య బొమ్మ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మొక్కలకు నీళ్లు పోస్తున్న రైతు కాపార్తి అంజన్న

### పంటను బ్రతికించడానికి మొక్క మొక్కకు నీళ్లు

**సంగారెడ్డి,కంగ్టి,జున్ 19 :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని వాలమూర్ శివర్లో పత్తి పంట సాగు చేస్తున్న వ్యవసాయ రైతు కాపార్తి ఆంజనేయులు, గురువారం పత్తి మొక్కలకు కూలీల ద్వారా నీళు పోయిస్తున్నారు. ఈ సందర్భంగా రైతు ఆంజనేయులు మాట్లాడుతూ దుక్కి దున్ని రీతి చేసి ఉంచిన పంట చేలలో మండలంలో వర్షం ఆధారిత పంటలు ఎక్కువగా పండించే రైతులు మొదటగా కురిసిన వర్షాలకు విత్తనాలు విత్తుకోగా మొలకెత్తిన అనంతరం వర్షుడు ముఖము చాటేయడంతో పంటను బ్రతికించే కొరకై రైతులు పడుతున్న పాట్లు చెప్పలేనంతవి అని అన్నారు. ఒక ట్యాంకర్ నీటిని సుమారు 4000 వేల రూపాయలు, కూలీలకు ఒక్కరికి 400 రూపాయలతో పత్తి బ్యాగులు,మందు సంచులు,విత్తనం నాటే వారి కూలీలు ఎకరాకు సుమారు పదివేల రూపాయల పెట్టుబడి పెట్టవలసి వస్తుందని అన్నారు. పుట్టిన పిల్లలకు ఏ రకంగా అయితే కాపాడుకోవడానికి కన్న తల్లిదండ్రులు ప్రయత్నం చేస్తూ ఉంటారో ఆ మాదిరిగానే పంటను బ్రతికించుకోనేదుకు రైతులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి:జూన్ 19,** తెలుగు రెండు రాష్ట్రాల టూరిజం,కార్మిక,బీసీ సంక్షేమం శాఖల మంత్రి గా పని చేసిన చిత్తరంజన్ దాస్ జన్మదిన వేడుకలు కల్వకుర్తి పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. చెందిన బీసీ సంఘాల నాయకులు,పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువాలతో సత్కరించి,కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ హరిదాస్,మాజీ ఎంపీపీ జూపల్లి వెంకటయ్య యాదవ్,బీసీ జాతీయ ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్,నిరంజన్,లక్ష్మయ్య గౌడ్,శరత్ చంద్ర శర్మ,గోపాల్,దారమోని గణేష్,ఆనంద్ గౌడ్,రమేష్ యాదవ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఇబ్బందులు చూడలేక

### ఆయిల్ డబ్బాలతో టాయిలెట్లు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుడు



**డోర్నకల్ : జూలై 19, :** మనసుండాలె గానీ మార్గాలు మస్తుగుంటాయని నిరూపించారో ఉపాధ్యాయుడు. పేరు కాశీనాథ్, మహబూబాబాద్ జిల్లా కురవి మండలం, రాజోలు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇక్కడ టాయిలెట్స్ ఫెసిలిటీ సరిగ్గా లేక విద్యార్థులు (బాలురు) ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాగైనా ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపాలనుకున్నారు కాశీనాథ్. ఇంకేముంది సృజనాత్మకతకు పదును పెట్టారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆరు బయట మూత్ర విసర్జనకు స్వస్తి చెప్తూ ప్లాస్టిక్ ఆయిల్ డబ్బాలతో అద్భుతంగా టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. తమ ఇబ్బందిని గుర్తించి సమస్యను వినూత్నంగా పరిష్కరించిన కాశీనాథ్కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## నేడు డయల్ యువర్ డిఎం



**ఎల్బీనగర్ జోన్ 19** మిదాని డిపో పరిధిలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 11 నుండి 12గంటల వరకు నిర్వహిస్తామని డిపో మేనేజర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో తమ సమస్యలను తెలిపే ప్రయాణికులు ఫోన్ నెంబర్ 9959226139 లో సంప్రదించాలని ఆయన కోరారు.

## యూకే పర్యటనకు బయల్దేరిన కేటీఆర్

**హైదరాబాద్ : జూన్ 19**



బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యూకే పర్యటనకు బయల్దేరారు. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో ఆక్స్ఫర్డ్ ఇండియా ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగే సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ సదస్సులో 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే అంశంపై చర్చ జరగనుంది. రాష్ట్రంలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకున్న చర్యలు, అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, సాంకేతిక వినియోగంపై కేటీఆర్ ప్రసంగిస్తారు.

## జిల్లా వ్యాప్తంగా అక్రమంగా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

**పుస్తకాలు యూనిఫామ్ పేరిట వేలాది రూపాయలు లూటీ**

**పుస్తకాలు ఉన్న రూమును సీజ్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి సూపరిండెంట్ రంగాచారి.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవికుమార్**



**పార్వతీపురం :జూన్ 19,** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థంలో జరుగుతున్న అక్రమాలను వెలికి తీసేందుకు ప్రయత్నించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు పార్వతీపురం కేంద్రంలో శ్రీ చైతన్య స్కూల్ నందు పుస్తకాల వ్యాపారాన్ని వెలికి తీసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బి. రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పేరుతో వేలకు వేలు విద్యార్థుల దగ్గర నుంచి దోచుకుంటున్నారని విద్య సంవత్సరం రాకముందే అనేకమైన అక్రమ అడ్మిషన్లు పేరుతో విద్యార్థులు నిలువెల్లా మోసం చేశారని ప్రస్తుతం పుస్తకాలు, యూనిఫామ్, ప్యాకెట్ ఫీజు, బిల్డింగ్ ఫీజ్, అనేక రకమైన ఫీజులతో విద్యార్థుల పైన అధిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఇంత వ్యాపారం జరుగుతున్న జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహారించడం వారి పైన చర్యలు తీసుకోవడంపై అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ విద్య వ్యాపారాన్ని అరికట్టని ఎడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖ సూపర్డెంట్ అధికారి స్కూలుకు చేరుకొని బుక్స్ ఉన్న రూమును సీజ్ చేయడం జరిగింది అని అన్నారు. దీనికి జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణం. మరియు ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 12 మంది మావోయిస్టుల లొంగుబాటు

### 12 ఆయుధాలు స్వాధీనం



**కొత్తగూడెం: జూలై 19,** ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై అరణ్యాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు చూపుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది మావోయిస్టులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. ఇందులో తొమ్మిది మంది పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. వీరితోపాటు 12 ఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు 81 %డ% 141 సీఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై మావోయిజాన్ని వీడీ జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గ చూపెడుతున్నారని అన్నారు. ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సాయుధ దళాల సంచారం తెలంగాణ, చతిస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నదని సరిహద్దు గ్రామ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా 2025 జనవరి నుంచి నేటి వరకు వివిధ కేడర్లలో పని చేస్తున్న 294 మంది మావోయిస్టులు లొంగిపోవడం జరిగిందని అన్నారు. ఇకపైన ఎవరైనా లొంగిపోదలుచుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్, లేదా బంధువుల ద్వారా గాని, నేరుగా అధికారుల ను సంప్రదించి జనజీవన స్రవంతిలో కలవాల్సిందిగా ఎస్పీ కోరారు.

## నెక్కొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు

### -ముఖ్యఅతిథిగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి...



**నెక్కొండ: 19 జూన్** వరంగల్ జిల్లా,నెక్కొండ మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ: స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను వేధిస్తున్నారని, నెక్కొండ మండలంలో అభివృద్ధి కన్నా అక్రమార్జన కోసమే కాంగ్రెస్ నాయకత్వం పని చేస్తుందని, తన శాసనసభ్యునిగా నెక్కొండ మండలంలోని ప్రధాన వాగుల పైన కోట్లాది రూపాయల నిధులతో బ్రిడ్జిలను చెక్ డ్యాములు, బీటీ రోడ్లను మంజూరు చేశానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండలంలో మెజార్టీ స్థానాలలో గెలుస్తుందని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో 6 గ్యారంటీలు 420 హామీల పైన నిలదీయాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారు రుణమాఫీ పూర్తిగా జరగలేదని, కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో, అభివృద్ధిలో నెక్కొండ మండలం ముందు వరుసలో నిలిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గత 18 నెలలుగా అభివృద్ధి నిలిచిపోయిందని, రైతుల కోసం నర్సంపేట నియోజకవర్గనికి ప్రత్యేకంగా తను తీసుకొచ్చిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని కొనసాగించలేనీ దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నార

## రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం.

**రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి.**



**జియ్యమ్మవలస మండలం:జూన్ 19,** పార్వతీపురం మన్యం జిల్లా. కురుపాం నియోజకవర్గం. జియ్యమ్మ వలస మండలం. తురక నాయుడువలస. చినకుదమ గ్రామాలలో గురువారం అరుకు పార్లమెంటు అధికార ప్రతినిధి డైనమిక్ యువ నాయకులు దొంకాడ రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్.కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ రైతులు నిమిత్తము సబ్సిడీ విత్తనాలు ఆమె చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. రాష్ట్రజనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందీశ్వరిలు ఆదేశాల మేరకు ఇటీవల ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ దశలివారీగా అమలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ పథకంలో భాగంగా తల్లికి వందనం అనే కార్యక్రమం ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకుని పిల్లల ఉంటే ప్రతి ఒక్కరికి 13000 రూపాయలు చొప్పున తల్లి యొక్క ఖాతాలోకి నేరుగా జమ చేయడం జరిగిందని ఆమెఅన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత,మహిళలకి ఉచిత గ్యాస్,ఎన్టీఆర్ భరోసా,తల్లికి వందనం మెగాడీఎస్సీ. అన్నదాత సుఖీభవ. అన్న క్యాంటీన్లు, అన్న క్యాంటీన్ తో పాటు త్వరలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క మహిళలకు ఆర్టీస్ట్ బస్సు సౌకర్యమలో ఉచిత ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో మునిపెన్నడు ఎరగని విధముగా గిరిశిఖరా గ్రామాలకు బీటీ రోడ్లు తో పాటు సీసీ రోడ్డులు వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అలాగే తురక నాయుడు వలస గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అరుకు పార్లమెంటు అధికారి ప్రతినిధి దొంకాడ రామకృష్ణ మాట్లాడుతూ. ఇంతవరకు రాష్ట్రములో ఏ ప్రభుత్వము స్కూల్లో చదువుతున్న పిల్లలకు సన్నబియ్యం పంపిణీ చేయలేదు. అటువంటిది రాష్ట్రములో కూటమి ప్రభుత్వము ఏర్పడిన సంవత్సరానికే ప్రతి స్కూల్ చదువుతున్న పిల్లలుఆరోగ్యంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు. మండల అధ్యక్షులు బొంగు సురేష్. జోగు భుజంగరావు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

**ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన యువజన నాయకులు...**



**గుర్రంపోడు : జూన్ 19,** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హాలియా పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాగార్జున సాగర్ నియోజక వర్గ అధ్యక్షులు మల్రెడ్డి భాను చందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కేక్ కట్ చేసిన అనంతరం కుల గణనపై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రి వెళ్ళి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ హరి నాయక్, నకిరేకంటి సైదులు, అమరేందర్ రెడ్డి,గుర్రంపోడు యూత్ అధ్యక్షులు కొత్త నాగరాజు,ఉపాధ్యక్షులు షేక్ షర్పుద్దీన్, త్రిపురారం అధ్యక్షులు వేణు, నిడ్మనూర్ అధ్యక్షులు జానయ్య, నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్, ఎస్సి సెల్ అధ్యక్షులు రంజిత్, నిడ్మనూర్ జనరల్ సెక్రటరీ మధు, సీనియర్ నాయకులు అన్నెపర్తి శివాజీ శర్మ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ మద్దాల భాను, సందీప్ రెడ్డి, చందు, విఘ్నేష్, రాకేష్ రెడ్డి బాలకృష్ణ, మహేష్, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు..

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్...

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : జూన్ 19**



కాగజ్నగర్ మున్సిపల్ వార్డు నెంబర్ 26 లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిఠల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి పక్క ఇండ్లు నిర్మించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పంపిణీ పకడ్బందీగా అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట తాజా మాజీ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తొలి టెస్టుకు ఇంగ్లండ్ జట్టు ప్రకటన



లీడ్స్: స్వదేశంలో భారత్‌తో జరుగబోయే ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా శుక్రవారం నుంచి మొదలుకానున్న తొలి టెస్టుకు ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించింది. బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇం గ్లండ్.. ఐదుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, ఇద్దరు పేస్ ఆల్‌రౌండర్లు, ఒకే ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగనుంది.ఇంగ్లండ్ తుది జట్టు:జాక్ క్రాలె, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జెమీ స్మిత్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్

# భారత్‌కు తొలి పరీక్ష..! ఇంగ్లండ్‌తో టెస్ట్.. హెడింగ్లీ పిచ్ రిపోర్ట్ ఇదే


టీమిండియా%-%ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానున్నది. జూన్ 20న లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో శుక్రవారం నుంచి తొలి టెస్ట్ మొదలవనున్నది. ఇప్పటికే భారత జట్టు లీడ్స్ చేరగా.. ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు హెడింగ్లీలోనే శిబిరం ఏర్పాటు చేసుకున్నది. ఈ నేపథ్యంలో హెడింగ్లీ పిచ్ స్వభావం ఎలా ఉంటుందనే దానిపై చర్చ మొదలైంది. లీడ్స్ గ్రౌండ్ హెడ్ రిచర్డ్ రాబిన్సన్ వివరాలు వెల్లడించారు. 'ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉంది. ఫలితంగా మంచి బ్యాటింగ్ పిచ్ తయారైంది. తొలి రోజు పేసర్లకు సహకరిస్తే, ఆపై పిచ్ నెమ్మదిగా మారే అవకాశం ఉంది' అని వెల్లడించారు. ఇంగ్లాండ్ జట్టు అనుసరిస్తున్న 'బజ్‌బాల్' ఆటశైలికి అనుకూలంగా ఉంటుందన్నారు. అయితే, ఈ పిచ్ యువ భారత బ్యాటింగ్ లైనప్‌కు పరీక్షగా మారవచ్చని రాబిన్సన్ అభిప్రాయం వ్యక్తం చేశారు.గతంలో ఈ మైదానంలో భారత్



ఎక్కువగా మ్యాచ్‌లు ఆడకపోవడం, ఈసారి టెస్ట్ సిరీస్ తొలి మ్యాచ్ ఇక్కడే జరగడం విశేషం. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో.. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ మ్యాచ్‌లో జడేజా, కేఎల్ రాహుల్ వంటి సీనియర్లు కీలక పాత్ర పోషించనున్నారు. యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్‌లకు కీలక అవకాశంగా మారనుంది. ఇదిలా ఉంగా.. తొలి టెస్టు ఇప్పటికే ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లండ్ ఐదుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, ఇద్దరు పేస్ ఆల్‌రౌండర్లు, ఒకే ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగనుంది. జాక్ క్రాలె, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జెమీ స్మిత్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్‌కు జట్టులో చోటు కల్పించింది. మరో వైపు భారత జట్టు కూర్పుపై కసరత్తు చేస్తున్నది.

# కూర్పుపై కసరత్తు

భారత క్రికెట్ జట్టు కీలక పోరుకు సిద్ధమైంది. ప్రతిష్ఠాత్మక ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడనున్న టీమ్‌ఇండియా అస్త్రశస్త్రాలతో సన్నద్ధమైంది. ఇంగ్లండ్ గడ్డపై ఏండ్లుగా ఊరిస్తూ వస్తున్న టెస్టు సిరీస్‌ను ఎలాగైనా ఒడిసి పట్టుకోవాలన్న పట్టుదలతో ఉన్న భారత్ అందుకు తగ్గట్లు పావులు కదుపుతున్నది. దిగ్గజ త్రయం రోహిత్, కోహ్లీ, అశ్విన్ వీడ్కోలు వేళ అంతగా అనుభవం లేని జట్టుతో బరిలోకి దిగుతున్న టీమ్‌ఇండియా..శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్టు కోసం ఆసక్తితో ఎదురుచూస్తున్నది. కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సారథ్యంలో పోటీపడబోతున్న భారత్‌కు అనుభవలేమి ప్రతిబంధకంగా కనిపిస్తున్నది. రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌ల ద్వారా ఇప్పటికే ఒక అంచనాకు వచ్చిన టీమ్ మేనేజ్‌మెంట్ తుది జట్టు కూర్పుపై దృష్టి సారించింది. ఎవరిని ఏ స్థానంలో ఆడించాలనే దానిపై వ్యూహాలు రచిస్తున్నది.భారత క్రికెట్‌లో నవ శకానికి నాంది పడింది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికకు తోడు దేశవాళీ టోర్నీల్లో నిలకడగా రాణిస్తున్న యువ క్రికెటర్లకు జాతీయ జట్టులో చోటు దక్కింది. తాము పడ్డ కష్టానికి ప్రతిఫలంగా టీమ్‌ఇండియాకు ఎంపికైన యువ క్రికెటర్లు అవకాశాలను అందిపుచ్చుకుంటూ సత్తాచాటాలని చూస్తున్నారు. ముఖ్యంగా టీమ్‌ఇండియాకు తొలిసారి టెస్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న గిల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఓవైపు కెప్టెన్సీ బాధ్యతలకు తోడు కీలకమైన బ్యాటింగ్‌తో జట్టును ముందుండి నడిపించాల్సిన అవసరం ఏర్పడింది.అంతోఇంతో ఇంగ్లండ్‌లో ఆడిన అనుభవమున్న కేఎల్ రాహుల్, బుమ్రా, సిరాజ్, పంత్, జడేజా పెద్ద దిక్కుగా కనిపిస్తున్నారు. డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్‌లో తొలి టెస్టు సిరీస్ అయిన ఇంగ్లండ్‌తో పోరును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న టీమ్‌ఇండియా అందుకు తగ్గట్లు వ్యూహాలు రచిస్తున్నది. చీఫ్ కోచ్ గౌతం గంభీర్ మార్గదర్శకత్వంలో ఇంగ్లిష్ జట్టును దీటుగా ఎదుర్కొవడంపై దృష్టి సారించింది. ఇప్పటికే రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడి ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడ్డ క్రికెటర్లు తొలి టెస్టుకు వేదికైన లీడ్స్‌లో సత్తాచాటేందుకు పట్టుదలతో ఉన్నారు. అయితే తుది జట్టు కూర్పుపై ఒకింత ఆసక్తి నెలకొన్నది.నాలుగులో నాయకుడు!ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్‌కు తోడు కేఎల్ రాహుల్ వచ్చే అవకాశముంది. ఇంగ్లండ్ గడ్డపై



తొలిసారి టెస్టు సిరీస్ ఆడబోతున్న జైస్వాల్ ఏ మేరకు జట్టుకు శుభారంభం అందిస్తాడన్నది చూడాలి. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో అతడు 27.50 సగటుతో 110 రన్స్ చేశాడు. ఇంట్రాస్కాడ్ పోరులోనూ జైస్వాల్ అంతగా ఆకట్టుకోలేకపోయాడు. మరోవైపు ప్రస్తుత టీమ్‌లో సీనియర్ అయిన రాహుల్‌కు ఇంగ్లండ్‌లో 34.11 సగటు ఉంది. 2018(ఓవల్)లో 149కు తోడు, 2021లో 129 పరుగులు చేసిన అనువభం రాహుల్ సొంతం. దీనికి తోడు ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన రెండో వామప్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన రాహుల్ భారీ అంచనాలు కల్పించాడు.జైస్వాల్, రాహుల్ జట్టుకు మెరుగైన శుభారంభాన్ని ఇస్తే టీమ్‌ఇండియాకు తిరుగుండకపోవచ్చు. కీలకమైన మూడో స్థానం కోసం సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ మధ్య పోటీ ఏర్పడింది. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో పరుగుల వరద తర్వాత తిరిగి జాతీయ జట్టులోకి వచ్చిన కరణ్‌ను ఎక్కడ ఆడించాలన్నదానిపై టీమ్ మేనేజ్‌మెంట్ తర్జనభర్జన పడుతున్నది. కౌంటీల్లో ఆడిన అనుభమున్న కరణ్ తొలి మ్యాచ్‌లో డబుల్ సెంచరీ (204) చేసి తన వాడిని చూపించాడు.మరోవైపు దేశవాళీల్లో నిలకడగా రాణిస్తూ జాతీయ జట్టులో అరంగేట్రం కోసం ఎదురుచూస్తున్న ఈశ్వరన్ రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా 41.75 సగటుతో 167 పరుగులు చేశాడు. కోహ్లీ రిటైర్మెంట్‌తో ఖాళీ అయిన నాలుగో స్థానాన్ని కెప్టెన్ గిల్ భర్తీ చేయనున్నాడు. టాపార్డర్ విఫలమైతే ఇన్నింగ్స్‌కు ఇరుసులా మారుతూ ఆటను చక్కదిద్దాల్సిన కీలక బాధ్యత గిల్ ఎత్తుకోవాల్సి వస్తుంది. ఇక ఐదో స్థానంలో రిషభ్ పంత్ రానున్నాడు. మిడిలార్డర్‌లో పంత్ దూకుడు టీమ్‌ఇండియాకు కలిసిరానుంది.

సేనా (దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో 37 మ్యాచ్‌ల్లో 4 సెంచరీలు చేసిన అనుభవం పంత్ సొంతం.లోయార్డర్‌లో జడేజా ఆట చాలా కీలకం కానుంది. అటు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో రాణించే సత్తా ఉన్న జడేజా క్లిష్టమైన సమయాల్లో జట్టకు ఆపద్భాంవునిలా నిలిచిన సందర్భాలు ఉన్నాయి. పేస్ ఆల్‌రౌండర్ విషయానికొస్తే శార్దుల్ ఠాకూర్, నితీశ్‌కుమార్ మధ్య పోటీ నెలకొన్నది. ఇంట్రాస్కాడ్ మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన శార్దుల్ తనపై నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. దీనికి తోడు ఇంగ్లండ్‌లో ఆడిన అనుభవం శార్దుల్‌కు అదనపు బలం కానుండగా, నితీశ్ స్థానంపై సందిగ్ధత నెలకొన్నది.బుమ్రా సారథ్యంలో..పేస్ దళానికి జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యం వహించనున్నాడు. దాదాపు ఆరు నెలల తర్వాత టెస్టులు ఆడబోతున్న బుమ్రా..ఇంగ్లండ్‌ను ఎదుర్కొవడంలో చాలా కీలకం కానున్నాడు. వేగానికి తనదైన స్వింగ్ జోడిస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేయడంలో ఆరితేరిన బుమ్రా..టీమ్‌ఇండియాకు తురుపుముక్క. ఆదిలోనే ఇంగ్లండ్‌ను దెబ్బతీస్తే..మిగతాపనిని సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ కానిచ్చే అవకాశముంది. ఫిట్‌నెస్ సమస్యలకు తోడు పేస్ భారాన్ని అంచనా వేస్తూ బుమ్రాను సిరీస్‌లో బరిలోకి దింపాల్సిన అవసరముంది. హైదరాబాదీ స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. భారత పేస్ బౌలింగ్‌కు పిల్లర్‌గా భావిస్తున్న సిరాజ్ విరామం లేకుండా బౌలింగ్ చేయడంలో దిట్ట. ఐపీఎల్ లోమెరుపులు మెరిపించిన ప్రసిద్ధ్ సత్తాచాటితే టీమ్‌ఇండియా బౌలింగ్ కష్టాలు తీరినట్లే. వీరికి తోడు అర్ష్‌దీప్‌సింగ్, ఆకాశ్‌దీప్, కుల్దీప్‌యాదవ్ జతకలిస్తే భారత సుదీర్ఘ కల నెరవేరినట్లే

# కెప్టెన్‌గా గిల్‌కు కఠిన సవాల్.. ఓపికగా ఉంటేనే అంచనాలు అందుకోగలడు..!

భారత టెస్టు జట్టు సారథిగా తొలి పరీక్షకు సిద్ధమవుతున్నాడు శుభమన్ గిల్ ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ కు కెప్టెన్సీ వహించిన అనుభవం.. కోచ్ గౌతం గంభీర్ సహకారంతో మొదటి సిరీస్‌లోనే తన ముద్ర వేయాలనే కసితో ఉన్నాడీ యంగ్ లీడర్. జూన్ 20న లీడ్స్‌లోని హెడింగ్లే స్టేడియంలో ఇంగ్లండ్‌తో తొలి టెస్టు జరగనున్న నేపథ్యంలో మాజీ కోచ్ రవిశాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గిల్‌కు ఇంకా 25 ఏళ్లే. అతడి టెస్టు కెరియర్ ఇప్పుడిప్పుడే మొదలవుతోంది. 2020 డిసెంబర్లో అరంగేట్రం చేసిన గిల్ 32 మ్యాచుల్లో 35.05 సగటుతో 1,893 పరుగులు సాధించాడు. ఇంగ్లండ్ గడ్డపై అతడి బ్యాటింగ్‌కే కాదు కెప్టెన్సీకి కూడా పెద్ద సవాల్ ఎదురుకానుంది. చివరిసారిగా భారత్ రాహుల్ ద్రవిడ్ సారథ్యంలో 2007లో సిరీస్ విజేతగా నిలిచింది.ఇంగ్లండ్ పరిస్థితులను ఆకలింపు చేసుకోవడం.. జట్టును సమర్ధంగా నడిపించడం గిల్‌కు పెద్ద సవాల్. అయితే.. ప్రశాంతంగా ఉంటూ భావి సారథిగా ఉండాల్సిన లక్షణాలు తనలో ఉన్నాయని చాటాడు. ఆటగాడిగానే కాదు వ్యక్తిగతంగానూ గిల్ ఎంతో మెరుగయ్యాడు. తన ఈడు వాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తూ వాళ్ల ప్రేమాభిమానాలు చూరగొన్నాడు. అయితే.. ఇప్పటికీ అతడు నేర్చుకునే దశలో ఉన్నాడు' అని రవి శాస్త్రి





వెల్లడించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వీడ్కోలుతో భారత టెస్టు క్రికెట్‌లో నవశకం మొదలవ్వనుంది. గత ఏడాది నుంచి నిలకడగా రాణిస్తున్న గిల్ 37 వ సారథిగా ఎంపికయ్యాడు. ఇంగ్లండ్ పర్యటనతో అతడికి కెప్టెన్‌గా తొలి సిరీస్. సచిన్ %-% అండర్సన్ ట్రోఫీ జూన్ 20న షురూ కానుంది. బ్యాటింగ్ లైనప్ కసరత్తులో మునిగిపోయిన కోచ్ గంభీర్, గిల్.. గురువారం(జూన్ 19న) తుది జట్టును వెల్లడించే అవకాశముంది.అతడు ఓపిక ఉంటేనే అనుకున్న ఫలితాలు సాధించగలడు అని శాస్త్రి తెలిపాడు'ఇంగ్లండ్ పర్యటనలో కెప్టెన్‌గా రాణించడం గిల్‌కు నిజంగానే పెద్ద పరీక్ష. సీనియర్ల గైర్హాజరీలో ఉన్న వనరులతో జట్టును విజయ పథాన నడపడం గిల్ ముందున్న కఠిన సవాల్. అయితే.. సారథిగా ఇంగ్లండ్ పర్యటన, అక్కడి వాతావరణం గిల్‌కు కొత్త అనుభవం కానుంది. వీడ్కోలుతో భారత టెసుకాబట్టి అతడు ఓపికగా ఉంటే ఫలితాలు రాబట్టగలడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు నాయకత్వం వహించిన గిల్.. మైదానంలో తన వ్యూహాలతో మెప్పించాడు.

# అమ్మాయిల పొట్టి పోరుకు ముహూర్తం

మహిళల టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్ విడుదల జూన్ 12 నుంచి జులై 5 దాకా మెగా టోర్నీ పాక్ మ్యాచ్‌తో వేట ఆరంభించనున్న భారత్ దుబాయ్: క్రికెట్ అభిమానులకు వరుస ఏడాదుల్లో మెగా టోర్నీల మజాను అందించడానికి ఐసీసీ సిద్ధమైంది. ఈ ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిం చతలపెట్టిన మహిళల వన్డే ప్రపంచకప్‌నకు ఇటీవలే షెడ్యూల్ ప్రకటించిన ఐసీసీ.. తాజాగా వచ్చే ఏడాది ఇంగ్లండ్ ఆతిథ్యమివ్వబోతున్న మహిళల టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్‌నూ విడుదల చేసింది. జూన్ 12 నుంచి మొదలుకాబోయే ఈ మెగా టోర్నీ జులై 5న క్రికెట్ పుట్టినిల్లు లార్డ్స్ వేదికగా జరుగబోయే ఫైనల్‌తో ముగుస్తుంది.ఏడు వేదికల్లో 12 జట్లు తలపడనున్న ఈ ధనాధన్ పోరులో.. జూన్ 30న తొలి, జులై 2న రెండో సెమీస్ జరుగనుంది. ఇంగ్లండ్‌లోని ఎడ్జ్‌బాస్టన్, హాంప్‌షైర్ బౌల్, హెడింగ్లీ, ఓల్డ్ ట్రాఫర్డ్, ది ఓవల్, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్స్, లార్డ్స్‌లో మ్యాచ్‌లు జరుగనున్నాయి. జూన్ 12న ఆతిథ్య ఇంగ్లండ్.. ఎడ్జ్‌బాస్టన్‌లో శ్రీలంకతో జరుగబోయే మ్యాచ్‌తో టోర్నీ మొదలవనుంది.



భారత జట్టు దాయాది పాకిస్థాన్‌తో జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే మ్యాచ్‌తో టైటిల్ వేటను ఆరంభించనుంది. భారత్, ఆస్ట్రేలియా మధ్య జూన్ 28న లార్డ్స్‌లో జరిగే మ్యాచ్‌తో లీగ్ దశకు తెరపడనుంది.రెండు గ్రూపులు 12 జట్లు పాల్గొననున్న ఈ టోర్నీలో జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-1లో ఆరుసార్లు విజేత ఆస్ట్రేలియా, నిరుటి ఎడిషన్ రన్నరన్ దక్షిణాఫ్రికా, భారత్, పాకిస్థాన్‌తో పాటు రెండు క్వాలిఫయింగ్ టీమ్స్ (ఇంకా ఖరారు కాలేదు) ఉండగా.. గ్రూప్-2లో డిఫెండింగ్ చాంపియన్స్ న్యూజిలాండ్, వెస్టిండీస్, శ్రీలంక, ఇంగ్లండ్, రెండు క్వాలిఫయింగ్ టీమ్స్ ఉన్నాయి. లీగ్ దశ ముగిసేసరికి గ్రూప్‌లో టాప్-2లో ఉన్న నాలుగు జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి.

# మైక్రోసాఫ్ట్‌లో మరో రౌండ్ లేఆఫ్స్.. వేలాది మందిపై ప్రభావం..

ఆర్థిక అస్థిరత, పెరుగుతున్న కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వల్ల టెక్ ఇండస్ట్రీలో ఉద్యోగాల కోతలు (%శ్రీఖఎశీటటం%) కొనసాగుతున్నాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి దిగ్గజ కంపెనీలు వందల మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 130 కంపెనీలు కలిసి 61 వేల మంది ఉద్యోగులను తొలగించాయి.ఇక ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ (%వీఱఛతీశీంశీట్%) ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తాజాగా మరో రౌండ్ లేఆఫ్స్‌కు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల కోతకు సిద్ధమైనట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా వేలాది మందిపై వేటు వేయనున్నట్లు తెలిపింది. తాజా రౌండ్ సేల్స్ విభాగంలో ఉండనున్నట్లు సంస్థ అధికారులను ఊటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. అయితే, ఈ లేఆఫ్స్‌పై మైక్రోసాఫ్ట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను




తగ్గించడం,2025 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల కోతకు సిద్ధమైనట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా వేలాది మందిపై వేటు వేయనున్నట్లు తెలిపింది. తాజా రౌండ్ సేల్స్ విభాగంలో ఉండనున్నట్లు సంస్థ అధికారులను ఊటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. అయితే, ఈ లేఆఫ్స్‌పై మైక్రోసాఫ్ట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.కాగా, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరిలో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. ఈనెల ఆరంభంలో కూడా పలువురిపై సంస్థ వేటు వేసింది. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూన్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

# మీ గూగుల్ క్యాంపస్ రెండెకరాలే!

**హైదరాబాద్**,) 'హైదరాబాద్‌లో గూగుల్ ఆఫీస్ రెండు ఎకరాల్లో మాత్రమే ఉంది. మా ఇందిరా మహిళా శక్తి సెంటర్ మూడున్నర ఎకరాల్లో ఉంది. మా మహిళలతోనే గూగుల్‌కు పోటీ'.. ఇవీ బుధవారం హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్(జీఎస్‌ఈసీ)ను ప్రారంభించిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలుతెలంగాణ మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారనచెప్పారు. గూగుల్ ఇన్నోవేటివ్ సంస్థ అని, తమది ఇన్నోవేటివ్ ప్రభుత్వమని తెలిపారు. వెలువడలేదు.కాగా, విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం సిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. కతాజా రౌండ్ సేల్స్ విభాగంలో ఉండనున్నట్లు సంస్థ అధికారులను ఊటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. అయితే, ఈ లేఆఫ్స్‌పై మైక్రోసాఫ్ట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల హైదరాబాద్ అంటే ఒక నగరం కాదని.. ఒక భవిష్యత్తు అని అభివర్ణించారు. అంతర్జాతీయ టాప్ 10 టెక్ దిగ్గజాల్లో ఏడు హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, ఇతర దిగ్గజ సంస్థలు తెలంగాణతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 82 పాయింట్లు డౌన్.

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఉదయం ఫ్లాట్‌గా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఏ దశలోనూ మార్కెట్ కోలుకోలేదు. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 81,403.94 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,583.94 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. 81,191.04 పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 82.79 పాయింట్లు నష్టపోయి 81,361.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 18.80 పాయింట్లు పతనమై.. 24,793.25 వద్ద ముగిసింది.దాదాపు 928 షేర్లు లాభపడగా.. 2,907 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా కన్స్యూమర్, ఐషర్ మోటార్, ఎం అండ్ ఎం, విప్రో, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ లాభాలను ఆర్జించాయి. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, అదానీ ఎంటర్‌ప్రైజెస్ నష్టపోయాయి. బీఎస్ఈ



మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఒక్కొక్కటి 1.5 శాతం కంటే ఎక్కువగానే పడిపోయాయి. ఆటో మినహా మిగతా రంగాలన్నీ ఐటీ, మీడియా, మెటల్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్, ఫార్మా, టెలికాం, పీఎస్‌యూ బ్యాంక్ 0.5-2 శాతం తగ్గడంతో నష్టపోయాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మూడు సొసైటీల మధ్య క్లాష్.. సొసైటీకి ఈ కథ అవసరం



మంచి కథలు రావాలంటే స్టార్స్ కలిసి పనిచేయాలి. ఇంతకుముందు కూడా నేను స్టార్స్‌తో కలిసి సినిమాలు చేశాను. నాన్నగారు(ఏఎన్ఆర్) ఎన్టీఆర్ గారు, కృష్ణ గారు, శోభన్‌బాబు గారు.. ఇలా అంత మంది కలిసి ఎన్నో సినిమాలు చేశారు. అందుకే నేను కూడా అప్పుడప్పుడు ఇలాంటి ప్రయత్నాలు చేస్తుంటా" అని అక్కినేని నాగార్జున అన్నారు. ధనుష్‌తో కలిసి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన చిత్రంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ నెల 20న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో నాగార్జున్ విలేకర్లతో మాట్లాడారు.మైండ్‌లో ఎప్పటి నుంచో...

శేఖర్ కమ్ములతో వర్క్ చేయాలని చాలాకాలంగా ఉంది. ఆనంద్ దగ్గర నుంచి ఆయన సినిమాలు గురించి మనందరికీ తెలుసు. ఆయన కథల్లో సోషల్ రిలవెంట్ పాయింట్ ఉంటుంది. మిగతావన్నీ కూడా కమర్షియల్‌గానే ఉంటాయి. చక్కని పాటలు ఉంటాయి. ఆయన దర్శకత్వం శైలి నాకు ఇష్టం. ఎప్పటి నుంచో అనుకుంటున్న సినిమా ఇప్పటికి కుదిరింది. కుబేరలో చాలా మంచి యూనిక్ పాయింట్ ఉంది. ఇప్పుడున్న సొసైటీకి ఆ పాయింట్ చాలా రిలెవెంట్. శేఖర్ గారికి ఈ పాయింట్ మైండ్‌లో ఎప్పటినుంచో ఉంది. ఈ సినిమాల్లో మంచోళ్ళు ఉన్నారు. చెడ్డోళ్ళు ఉన్నారు. అల్ట్రారిచ్, మిడిల్ క్లాస్, బిలో పావర్టీ లైన్.. ఇలా మూడు సొసైటీల మధ్య క్లాష్ ఈ సినిమాలో ఉంటుంది. దేవిశ్రీ సంగీతం లో ప్రతి పాట సందర్భానుసారంగా వస్తాయి. ఈ సినిమాకు సంగీతం చాలా ముఖ్యం. దేవి వండర్ ఫుల్ మ్యూజిక్ ఇచ్చాడు.ప్ర కొత్తగానే ఉంటుంది..ఈ సినిమాలో నాది మిడిల్ క్లాస్ క్యారెక్టర్.ి సీబీఐ ఆఫీసర్ క్యారెక్టర్‌లో కనిపిస్తా.. మంచి చేయాలా? చెడు చేయాలా? అనే సంఘర్షణ మధ్య ఆ క్యారెక్టర్ ఉంటుంది. ఈ సినిమా కథ డిఫరెంట్. నా బాడీ లాంగ్వేజ్, మాట తీరు, రియాక్షన్.. అన్ని కూడా కొత్తగా ఉంటాయి. క్యారెక్టర్స్‌లో చాలా షేడ్స్ వుంటాయి. ఈ సినిమాలో రెగ్యులర్ స్క్రీన్ ప్లే ఉండదు. రొటీన్ క్యారెక్టర్స్ కావు. ప్రతీది డిఫరెంట్‌గా ఉంటుంది. ఇందులో ఏ క్యారెక్టర్ కూడా హీరో హీరోయిన్ అనడానికి లేదు. అన్ని పాత్రలుగానే ఉంటాయి. ఇలాంటి సినిమాలు చేయడానికి గట్స్ కావాలి. శేఖర్ నా క్యారెక్టర్ ని చాలా అద్భుతంగా రాశారు. సెటిల్డ్ పెర్ఫార్మన్స్‌కి మంచి స్కోప్ ఉండే క్యారెక్టర్ ఇది. రియల్ లైఫ్‌కి రిలేటెడ్ గా ఇందులో చాలా ఇన్సిడెంట్స్ ఉంటాయి. అయితే నా పాత్ర కోసం శేఖర్ చేసిన మార్పులు ఏమీ లేవు. ఆయన ఏమనుకున్నారో అదే చేశారు. నేను కూడా ఎలాంటి మార్పులు అడగలేదు. మా ఇంట్లో అందరూ శేఖర్‌తో సినిమాలు చేశారు. చైతూని అడిగా శేఖర్ వర్కింగ్ స్టైల్ గురించి. 'ఆయన వర్కింగ్ స్టైల్ చాలా బాగుంటుంది. మీరు సినిమా అంతా ఎంజాయ్ చేస్తారని' చెప్పాడు. అర్థమైంది.ఇక నిర్మాతలు సునీల్ నారంగ్, పుష్కర రామ్మోహన్‌గారు ఓ పెద్ద సినిమాను పాన్ ఇండియా స్థాయిలో చేయాలనుకుని ఈ సినిమా చేశారు. ఇద్దరూ పాషన్ ఉన్న నిర్మాతలే. డైరెక్టర్ శేఖర్ కమ్ము?కి కావాల్సినది ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఇచ్చారు. సినిమా చాలా అద్భుతమైన క్వాలిటీతో సినిమా తీశారు.కింగ్ 100 ప్లాన్స్ జరుగుతున్నాయి..కూలీలో పాత్ర కూడా కొత్తగా ఉంటుంది. లోకేష్ కనకరాజ్ కంప్లీట్ న్యూ ఏజ్ డైరెక్టర్. క్యారెక్టర్ చాలా కొత్తగా వుంటుంది. ఫస్ట్ టైం ఇలాంటి క్యారెక్టర్ చేస్తున్నాను. నాకు సితార , పీపుల్ మీడియా ఫ్యాక్టరీ.. ఇలా అన్ని బ్యానర్‌లో సినిమాలు చేయాలని ఉంది. అలా ప్రాజెక్ట్ సెట్ అవ్వాలని కోరుకుంటున్నా. ఇక పాన్ ఇండియా ట్రెండ్ విషయానికొస్తే.. అలా సినిమాలు చేయడం చాలా కష్టమైన పని. అన్ని సినిమాలు దానికి సరిపోవు. పాన్ ఇండియా సినిమా అని తీసినవన్నీ కూడా పాన్ ఇండియా సినిమాలు కావడం లేదు. ప్రస్తుతం నా 100వ సినిమా ప్లానింగ్‌లో ఉన్నాం. వర్కింగ్ టైటిల్ కింగ్ 100 అని పెట్టారు.

## కూతురి పెళ్లి కోసం దాచుకున్న డబ్బు కాలిపోతే నా కళ్లలో నీళ్లు తిరిగాయి : శేఖర్ కమ్ముల

ఎ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు దర్శకుడు శేఖర్ కమ్ముల. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన 2021లో జరిగిన ఒక సంఘటన గురించి పంచుకున్నాడు. కూతురి పెళ్లి కోసం ఒక రైతు 2 లక్షలు దాచుకోగా.. ఆ డబ్బు మంటల్లో కాలిపోతే శేఖర్ కమ్ముల అతడికి ఆర్థిక సహాయాన్ని అందించాడు.ఈ విషయం గురించి తాజాగా మాట్లాడుతూ.. కూతురి పెళ్లి కోసం ఓ రైతు దాచుకున్న డబ్బు కాలిపోయిందని తెలిసి నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఎంతో కష్టపడి సంపాదించిన ఆ డబ్బు అలా కాలిపోవడం నన్ను తీవ్రంగా కలిచివేసింది. బాగా డబ్బున్నవాడికి నోట్ల కట్టలు మంటల్లో కాలిపోతే కేవలం బాధేస్తుంది, అలాంటిది ఒక పేద రైతు కష్టపడి సంపాదించిన డబ్బు అలా కాలిపోతే అతడి బాధేంటే అర్థం చేసుకోనవసరం లేదు. అతడి కష్టం ఇలా వృథా అవ్వడం నా మనసును బాగా కదిలించింది. అందుకే ఆ రైతుకు నా వంతు



సహాయంగా రూ.2లక్షలు పంపించాను. అంటూ శేఖర్ చెప్పుకోచ్చాడు.అసలు ఏం జరిగిందంటే.. 2021లో సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, నేలమర్రికి చెందిన కప్పల లక్ష్మయ్య అనే రైతు పూరిల్లు అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఈ ఘటనలో ఆయన తన కూతురు పెళ్లి కోసం బీరువాలో దాచుకున్న 2 లక్షల రూపాయల నగదు మంటల్లో కాలిపోయాయి. అయితే ఈ విషయం తెలుసుకున్న దర్శకుడు శేఖర్ కమ్ముల చలించిపోయారు. వెంటనే స్పందించి, లక్ష్మయ్య కుటుంబానికి అండగా నిలిచారు. నేరుగా రైతు బ్యాంక్ ఖాతాకు రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని పంపించారు. అంతేకాకుండా, లక్ష్మయ్య కుటుంబంతో స్వయంగా మాట్లాడి, అవసరమైతే మరింత సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా కూతురి పెళ్లిని మంచిగా, సంతోషంగా జరిపించాలని కోరారు.

## మమ్ముట్టికి క్యాన్సరా?.. ఆయన ఫ్రెండ్ ఏమన్నారంటే

మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఆరోగ్యంపై అనేక రకాలుగా వార్తలొస్తున్న సంగతి తెలిసిందే. సోషల్‌మీడియాలో రకరకాల ప్రచారాలు సాగుతుండటంతో దేశవ్యాప్తంగా ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మమ్ముట్టి తాజా పరిస్థితిపై ఎవరైనా క్లారిటీ ఇచ్చి పుణ్యం కట్టుకోవాలంటూ కామెంట్లు పెడుతున్నారు. తాజాగా ఈ విషయమై మమ్ముట్టి స్నేహితుడు, రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిట్టాస్ స్పందించారు.'మమ్ముట్టి ఆరోగ్యం గురించి వస్తోన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఆయన చిన్న ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు. కానీ ఎవరూ కంగారుపడాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఆయన పరిస్థితి మెరుగ్గానే ఉంది. ఈరోజే ఆయనతో మాట్లాడాను. రంజాన్ కారణంగా మమ్ముట్టి షూటింగుల నుంచి బ్రేక్ తీసుకుని వెకేషన్‌కి వెళ్లారు.. తిరిగొచ్చిన వెంటనే మోహన్‌లాల్‌తో కలిసి మహేశ్ నారాయణన్ చిత్రంలో నటించాల్సి ఉంది. ఈలోగా ఆయన స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు' అని జాన్ బ్రిట్టాస్ తెలిపారు.లి మంటల్లో రూ.2లక్షల నగదు కాలిపోయింది.. కన్నీళ్లు ఆగలేదు -



శేఖర్ కమ్ముల భావోద్వేగంమరోవైపు మమ్ముట్టికి క్యాన్సర్ అంటూ జరుగుతోన్న ప్రచారాన్ని ఆయన టీమ్ ఖండించింది. దయచేసి ఎవరూ ఇలాంటి పుకార్లను నమ్మొద్దని సూచించింది. ఎంపీ జాన్ బ్రిట్టాస్ ప్రకటన కంటే ముందే మమ్ముట్టి టీమ్ ఈ విధంగా ప్రకటించింది. దీన్ని బట్టి చూస్తే మమ్ముట్టికి స్వల్ప అనారోగ్యం తప్ప ఎలాంటి ప్రమాదం లేదని తెలుస్తోంది. దీంతో ఆయన ఎప్పుడెప్పుడు షూటింగ్‌కి హాజరవుతారా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. మమ్ముట్టి వయసు 73 ఏళ్లు.దయచేసి ఎవరూ ఇలాంటి ఇంత ఏజ్‌లోనూ ఆయన ఫిట్‌నెస్ చూస్తే ఎవరైనా షాకవుతారు . మంచి ఆహారపు అలవాట్లతో పాటు రెగ్యులర్‌గా వ్యాయామం చేసే మమ్ముట్టి హెల్త్‌పై చాలా శ్రద్ధ తీసుకుంటారు.

## రోజుకు 10 గంటలు వివాదం.. దీపికాకు జెనీలియా కౌంటర్


సినిమా .. ఒక గ్లామర్ ప్రపంచం. ఇక్కడ వివాదాలకు ఎంత దూరంగా ఉంటే అంత ఎక్కువ కాలం ఉంటారు అనేది పాత మాట. ఇప్పుడు ఎన్ని వివాదాల్లో ఉంటే అంత ఎదుగుతారు అనేది కొత్త మాట. చిన్న విషయమైనా.. పెద్ద విషయమైనా వివాదం కావాల్సిందే అని అనుకొనే నటీనటులు లేకపోలేదు. ఇక ఈ మధ్యకాలంలో వివాదల్లోనే మునిగి తేలుతున్న హీరోయిన్స్ లో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొంఒకరు. బాలీవుడ్ లో స్టార్ హీరోలందరి సరసన నటించి.. అత్యంత అధిక పారితోషికం తీసుకొనే హీరోయిన్ గా ఎదిగింది.తెలుగులో కల్కి 2898 సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఈ భామను.. స్పిరిట లో హీరోయిన్ గా సెలెక్ట్ చేశాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా.అయితే కథ అంతా నచ్చినా దీపికా మాత్రం కొన్ని కండిషన్స్ పెట్టింది. రెమ్యూనరేషన్ ఎక్కువ ఇవ్వడంతో పాటు కేవలం 8 గంటలు మాత్రమే పనిచేస్తానని చెప్పుకొచ్చింది. ఇక ఈ కండీషన్స్ కు వంగా ఒప్పుకోకపోవడంతో ఆమె రివెంజ్ గా స్పిరిట్ స్టోరీని లీక్ చేసింది. దీంతో వంగా.. దీపికా పై ఫైర్ అవ్వడంతో ఈ గొడవ కాస్తా పెద్ద వివాదంగా మారింది. దీపికా 8 గంటల పని విధానంపై పలువురు పలురకాలుగా మాట్లాడారు. కొందరు దీపికాకు మద్దతు




పలకగా.. మరికొందరు దీపికాను విమర్శిస్తున్నారు.ఇక రోజుకు 10 గంటల పని విధానంపై మరో బాలీవుడ్ నటి జెనీలియా తనదైన రీతిలో స్పందించింది. తాజాగా ఆమె సితారే జమీన్ పర్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న జెనీలియా మాట్లాడుతూ ' సెట్ లో ఎక్కువ సేపు పని చేయడం అందరికీ కష్టమే. కానీ, అసాధ్యం అయితే కాదు కదా. ఒక్కోసారి నేను 10 గంటలు పనిచేస్తాను. అయినా కూడా మేడమ్.. ఇంకో రెండు గంటలు పని చేస్తారా.. ? అని దర్శకుడు అడిగినప్పుడు .. 12 గంటలు కూడా పనిచేయాల్సి వస్తుంది.మన అవసరం ఉంది అన్నప్పుడు మన సమయాన్ని సర్దుబాటు చేసుకోవడంలో తప్పు లేదు. ఇలా చేయడం సరైనదే అని నా అభిప్రాయం. ఒక్కోసారి రెండు, మూడు రోజులు కూడా పనిచేయాల్సి వస్తుంది. అది మన వృత్తి" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం జెనీలియా వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక ఈ వ్యాఖ్యలపై నెటిజన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీపికాకు మంచి కౌంటర్ ఇచ్చినట్లు జెనీలియా మాట్లాడిందని కామెంట్స్ పెడుతున్నారు.

## ఆయనతో నా డ్రీమ్.. డ్రీమ్ ప్రాజెక్ట్


మళవికా మోహనన్ ) సోషల్ మీడియాలో సూపర్ యాక్టివ్‌గా ఉంటారు. అప్పుడప్పుడు అంటూ అభిమానులతో చాట్ చేస్తుంటారు. తాజాగా ఆమె రెండు సినిమాల షూటింగ్ పూర్తి చేసి ప్రమోషన్స్‌కు సిద్ధమవుతోంది. తాజాగా ఎక్స్ వేదికగా ఫ్యాన్స్‌తో ముచ్చటించింది. రాజమౌళిడైరెక్షన్‌లో పని చేయాలనుందనే కోరికను బయటపెట్టింది. రజనీకాంత్‌తో నటించిన పేట తన కెరీర్‌లో ప్రత్యేకమైన సినిమా అని చెప్పారు.ఈ క్రమంలోనే ఓ అభిమాని పెళ్లి గురించి ప్రస్తావించాడు. 'నన్ను పెళ్లి చేసుకుంటారా?' అని ఆ అభిమాని సరదాగా ప్రశ్నించగా.. తనకు దెయ్యాలంటే భయమని మాళవిక రిప్లై ఇచ్చారు. అలా అనడానికి కారణం ఏంటంటే.. ఆ అభిమాని ఎక్స్ అకౌంట్ పేరు 'ఘోస్ట్' (%స్త్రష్ట్రశీర్%)) అని ఉంది. అందుకే ఆమె అలా సమాధానమిచ్చింది. ఇంకా ఆమె ది రాజా సాబ్ చిత్రం గురించి మాట్లాడింది. ఈ చిత్రంలో డిపరెంట్‌గా నా క్యారెక్టర్ ఉంటుంది. గ్లామర్‌గానూ ఉంటుంది. ఇందులో నా నుంచి మంచి మాస్ సాంగ్ ఆశించవచ్చు. త్వరలోనే ప్రమోషన్స్‌లో పాల్గొంటా" అని అన్నారు. మోహన్‌లాల్‌తో కలిసి నటించిన 'హృదయపూర్వం' ఇంకా ఆమె ది రాజా సాబ్ చిత్రం గురించి మాట్లాడింది. ఈ చిత్రంలో డిపరెంట్‌గా నా క్యారెక్టర్ ఉంటుంది. గ్లామర్‌గానూ ఉంటుంది. ఇందులో నా నుంచి మంచి మాస్ సాంగ్ ఆశించవచ్చు. త్వరలోనే ప్రమోషన్స్‌లో పాల్గొంటా" అని అన్నారు. మోహన్‌లాల్‌తో కలిసి నటించిన 'హృదయపూర్వం' గురించి చెబుతూ 'మోహన్‌లాల్ సినిమాలు చూస్తూ పెరిగిన నేను.. ఆయనతోనే కలిసిప్రభాస్ ను ఫస్ట్ టైమ్ సెట్స్ లో కలిసిన సందర్భాన్ని స్పెషల్ మూవ్ మెంట్ గా తాను ఫీలైనట్లు మాళవిక చెప్పింది. ప్రభాస్ ఎంతో గౌరవంగా, స్నేహంగా ఉంటారని, బాగా మాట్లాడతారని పేర్కొంది. మారుతీ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఎఈ చిత్రంలో డిపరెంట్‌గా నా క్యారెక్టర్ ఉంటుంది. గ్లామర్‌గానూ ఉంటుంది. ఇందులో నా నుంచి



మంచి మాస్ సాంగ్ ఆశించవచ్చు. త్వరలోఁన నటించడం ఆనందంగా ఉంది ' అని చెప్పారు. వేరే రంగాన్ని ఎంచుకోవలసి వస్తే వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీని ఎంచుకుంటానన్నారు మాళవిక.గురించి చెబుతూ 'మోహన్‌లాల్ సినిమాలు చూస్తూ పెరిగిన నేను.. ఆయనతోనే కలిసి నటించడం ఆనందంగా ఉంది ' అని చెప్పారు. వేరే రంగాన్ని ఎంచుకోవలసి వస్తే వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీని ఎంచుకుంటానన్నారు మాళవిక.'ది రాజా సాబ్' టీజర్ సూపర్ రెస్పాన్స్ తెచ్చుకుంటున్న నేపథ్యంలో మాళవిక మోహనన్ సోషల్ మీడియా ద్వారా స్పందించింది. "రాజా సాబ్" టీజర్ కు వస్తున్న రెస్పాన్స్ తో హ్యాపీగా ఫీలవుతున్నట్లు తెలిపింది. ప్రభాస్ ను ఫస్ట్ టైమ్ సెట్స్ లో కలిసిన సందర్భాన్ని స్పెషల్ మూవ్ మెంట్ గా తాను ఫీలైనట్లు మాళవిక చెప్పింది. ప్రభాస్ ఎంతో గౌరవంగా, స్నేహంగా ఉంటారని, బాగా మాట్లాడతారని పేర్కొంది. మారుతీ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఎఈ చిత్రంలో డిపరెంట్‌గా నా క్యారెక్టర్ ఉంటుంది. గ్లామర్‌గానూ ఉంటుంది. ఇందులో నా నుంచి మంచి మాస్ సాంగ్ ఆశించవచ్చు. త్వరలోనే ప్రమోషన్స్‌లో పాల్గొంటా" అని అన్నారు. మోహన్‌లాల్‌తో కలిసి నటించిన 'హృదయపూర్వం' ఇంకా ఆమె ది రాజా సాబ్ చిత్రం గురించి మాట్లాడింది. ఈ చిత్రంలో డిపరెంట్‌గా నా క్యారెక్టర్ ఉంటుంది.్ౖయక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమా డిసెంబర్ 5న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## మహేశ్ సినిమా... ఎంతైనా తగ్గేదేలే.

బాలీవుడ్‌లో భారీ కాన్వాస్ కథలు, సెట్లు, కళాత్మక పంథాలో చిత్రాలను తెరకెక్కించడం అంటే గుర్తొచ్చే పేరు సంజయ్ లీలా భన్సాలీ దేవదాస్ సినిమా కోసం ఏకంగా 50 కోట్ల బడ్జెట్‌తో భారీ సెట్ నిర్మించారని అప్పట్లో గొప్పగా చెప్పుకున్నారు. అది తెరపై కనిపించింది. ఆయన తీసే సినిమా బడ్జెట్‌లో 15 నుంచి 35 కోట్లు సెట్స్ కోసం ఖర్చవుతుంది. బాజీరావు మస్తానీ, ప్రేమ్ రతన్ ధన్ సాయో, రామ్ లీలా, హీరామండి ఇవన్నీ ఆ కోవకు చెందినవే. అలాగే టాలీవుడ్ అలా భారీ సెట్స్ వేసే అలవాటు దర్శకుడు గుణశేఖర్‌కు ఉంది. ఎందుకంటే ఆయన ఎంచుకునే కథల స్పాన్ అలా ఉంటుంది. ఒక్కడు, వరుడు సహా చాలా సినిమాలకు కు సినిమా కోసం పూర్తి స్థాయి బడ్జెట్ కాస్త డల్‌గా వచ్చింది.ఆయన తర్వాత అలా భారీతనంతో సెట్స్ వేయడంలో రాజమౌళి ఘనాపాటి. అయితే ఆయనకు ఆర్థిక వనరుల దృష్ట్యా ఎలాంటి సమస్య లేదు. బెస్ట్ అవుట్‌పుట్ కోసం ఆయన ఎంత ఖర్చు చేయడానికైనా వెనకాడరు.





నిర్మిస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం ఆయన మహేష్ కథానాయకుడిగా ఎస్ఎస్ఎంబీ 29 తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే! ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో వారణాసిలో కీలక షెడ్యూల్ చేయాలట. ఇలాంటి భారీ చిత్రాన్ని తెరకెక్కించాలంటే సవాల్‌తో కూడిన విషయమే! పోలీసుల నుంచి అనుమతులు పొందడం అంత సులువు కాదు. దాంతోపాటు ప్రజలు, ప్రజల నుంచి చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. అది కష్టంతో తలపించే భారీ సెట్‌ని నిర్మించాలని ప్లాన్ దేవాలయాలు, ఘాట్‌లతో ఆధ్యాత్మికత నిండిన ప్రాంతంగా ఉంటుంది. అలాంటి నగరాన్ని ఒరిజినాలిటీ చూపించాలి. దాని కోసం రాజమౌళి టీమ్, ఆర్ట్ డైరెక్టర్‌తో కసరత్తులు చేస్తున్నారని తెలిసింది. పర్వతాలలో సంజీవని వనమూలికలు వెతకడానికి వెళ్ళిన హనుమంతుడు స్ఫూర్తితో ఈ కథను రూపొందించారని తెలుస్తోంది. దాదాపు వెయ్యి కోట్ల బడ్జెట్‌తో నిర్మాత కె.ఎల్.నారాయణ ఈ

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861